పీఠిక.

భాషాభిమానులారా !

నాయోఁపినకొలఁది నీ జయంతజయపాల మను నాటకమును రచించి లోకమున కర్పించితి. ఇంచుమించుగ నియ్యది నాప్రథమప్రయత్నమగుట నిం దనేక దోషము లుండవచ్చు పాఠకమహాశయు లిందున్నదోషముల మన్నించి యొప్పులనె గైకొన ప్రార్థించుచున్నాఁడ.

లోకమున నెంద ఱెందరో కవిపుంగవు లీజయంతజయపాల మునుమున్న రచించియుండిరి. మఱల నయ్యది నేను వ్రాయఁబూనుట హాస్యాస్పదమైనను నామిత్రులకోరిక ననుసరించి వ్రాయఁగడంగినందులకు మన్నింతురుగాక.


ఇట్లు,

విన్నవించు గ్రంథకర్త.

మద్దూరి శ్రీరామమూర్తికవి.

కాకినాడ,
13-2-31.

ఈనాటకమునందు వచ్చు పాత్రలు.



పురుషులు.

1. జయంతుఁడు—పాటలనగరాధీశ్వర కుమారుఁడు
2. జయపాలుఁడు—జయంతుని చెలికాఁడు
3. చిత్రకేతుఁడు—జయంతుని మామ
4. విజయసేనుఁడు—చిత్రకేతుని కుమారుఁడు
5. మంత్రి—చిత్రకేతుని మంత్రి
6. వెంకిఁడు—మేదరనాయకుఁడు

స్త్రీలు.

1. మోహిని—వారకాంత
2. భువనమోహిని—జయంతుని భార్య
3. చారుమతి—జయపాలుని భార్య
4. నర్మద } చారుమతి చెలికత్తెలు
5. సుశీల }
6. కాళికాదేవి

సందర్భానుసారముగా భటులు మరికొందరువత్తురు.



జయంతజయపాలము

ప్రథమాంకము.

ప్రథమరంగము.

స్థలము మోహినీశయనాగారము

[ప్రవేశము—మోహిని.]

(మోహిని-సవిలాసముగా నిలువుటద్దముచెంత నిలువబడి ముంగురులు సవరించుకొనుచు)

సీ. వెచ్చనేత్రములను । బిగువు [illegible]

[illegible]

[illegible]లకు నీప్రభావాతిశయము లేశమైనను దెలియదుగదా? ఒకానొక వేళ దెలిసియున్నను ప్రయోజనకారి కాజాలదుగదా? నిక్కముగ కట్టి యమూల్యతర పదార్థమును లోకైకవాంఛనీయమును, ధనమును స్వీకరించుటలో నాచతురాననుడు దనకుగల నిర్మాణచాతుర్యము [illegible]యు వినియోగించి యుండెనని దలంచుట సత్యేతరముగాదుగదా? ప్రియ మరుదెంచినది మొదలు ప్రాణము "హరీ" యనునంతవరకు ధనాసక్తి, ధనము [illegible], ధనా[illegible]పాయాన్వేషణము, ఒక్కటే నను విడుచునా? [illegible], [illegible] మగుటచే ననువిడంబును. అంతవరకేల, నన్ను ప్రాణంబును, ద్రవ్యార్జనకై ప్రాకులాడు[illegible] మానుల సాంప్రదాయముగదా! (సాలోచనముగా) నిక్కవమునకు ద్రవ్యార్జనకై నానావిధ ప్రయత్నములు ఫలించిన యా[illegible]న్నాంతి [illegible] నుండి [illegible] [illegible] [illegible]ప్రకొనవచ్చునుగదా! కాని [illegible] కొక్కని సమయము[illegible], యిక్కార్యమున నాకు జయము [illegible]మినా [illegible] దాయను [illegible] [illegible]యించుచున్నది. [illegible] [illegible] [illegible] [illegible]భాగ్యమును [illegible], [illegible] [illegible] [illegible] జయంతి జయపాలునకు, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ములు [illegible]లమగుటచే నా[illegible]హము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పుట్టినున్న [illegible]భాగ్యలక్ష్మైన [illegible]రసియు, [illegible] [illegible] [illegible] నా[illegible]ను పుట్టి[illegible] [illegible] చుట[illegible] [illegible]నాదమునకు వెనువలయుననియు భూపాలుండు [illegible] [illegible]నారిములు నా[illegible]ము సాధించువారల కొసంగుదునని ప్రక[illegible]. [illegible] [illegible] నా[illegible] [illegible] [illegible]బడి య[illegible] [illegible]నియే [illegible] [illegible]లంపు. [illegible] ప్రయత్నించిమా[illegible]. భూపాలుండు [illegible] [illegible] [illegible] [illegible] గ[illegible]గియుండ లేదనియే నాతలం పు. [illegible] కుమారులకు, అన్నదమ్ములకు, ప్రాణస్నేహితులకు, నాల

మగలకు నీనివైరము గల్గిన సమర్థతగలవారి లాడువారు. ఈవిష
యపరిజ్ఞానములేక భూపాలుఁడు తా నెన్నివిధములయత్నించినను విస
లుడగుటకు సందియమున్నదా? కాంతలు అనగనను వేశ్యకాంతలు.
అట్టివిషయములందు పరిశ్రమానుధనములగలవారైన స్త్రీలలోన, నొ
క్కమాటతో కార్యసాధనమునకు దగిల చాతుర్యమునుకలిగినది. కాన
నాకీకార్యమున జయము లభింపగల దనువాశ జనించుచున్నది. రా
కుమారుఁడు [illegible] తెలియవచ్చునుగదా? ఇ
చ్చటికే నా [illegible] చూచి నాయభిప్రాయ [illegible] నిర్ణయించెదగాక.

(నిష్క్రమించుచు [illegible].)

ద్వితీయాంకము.

[illegible]

[ప్రవేశము — [illegible].]

జయుఁ—

౧. [illegible]
[illegible]
[illegible]
[illegible].

సన్మిత్రుని [illegible] నాకు [illegible] నా
మ్మకము. బాధుఁడున్నాఁడా? నా [illegible] చేయున్నతరి లేనిపోని శా
స్త్రవ్యామోహములు [illegible] చేయుచున్నాఁడుగదా?
మిత్రుఁడు - సహృద్యావములగల మిత్రుఁడు. [illegible]
చిన సయ్యాది తనకుగా భావించి తొలగిచయత్నించును. గాని దూరగు
డగునా? ప్రియమునకాశించి [illegible] యిచ్చకము
లాడుచు వరిజేయు మిత్రులందఱును పరమపవిత్రమైన మిత్రత్వమున

కపయశ మొదటినా స్నేహమూర్తులని తలంపవలయును. నిక్కముగా సుహృద్భావముగల మాజయపాలునివంటి మిత్రుడు లభించుట పూర్వజన్మ సంచితానేక సుకృత విశేషఫలంబనుట కిసుమంతయు సందియ ముండెనాగదా? నే డీతని మూలమున దెంచినట్లు తోచదు. కాదు కాదు. పొరబడుచుంటిని. వచ్చి యుండెనో నారాకకై నిరీక్షించు చుండును. (పరిక్రమించుచున్న జనకుజూచి) అదే వనపాలునితో నేమో మాట్లాడుచున్నాడు. మిత్రమా! మిత్రమా!!

[ప్రవేశము-జయపాలుడు.]

జయ—నాకొరకే యుంటివే [illegible] భావించితిని.

జయం—[illegible] దేశితిని. కాని, నను [illegible] నేమో [illegible] వయ్యాది [illegible] వలయుననుట [illegible]

[illegible]

[illegible] రాజ్య [illegible]

[illegible] యున్న [illegible] మే. కాని [illegible]

ప్రథమాంకము.

రెవ్వరును లేరు. తొల్లి శ్రీరాము డేమన్నాఁడో తెలియదా? నీవ ట్లు జనకునితో బలుకుటకు గల హేతు వెద్దియో గోచరింపదు.

జయం—నాయభిమత మెఱిఁగింపుమందునా? ధరాపరిపాలనాభారము తలపైబడిన నిర్వృతిసుఖములో నావగింజంతైన నష్టపడుం దనియే నాయభిప్రాయము.

జయ—ఏల?

జయం—ఏలా?

సీ. రాజ్యరక్షణచింత | రతిగ్రాంచం గాని
విముఖతాజూపింప | పిలుకల -
సభలోన గూర్చుండి | చర్చించు టేగాని
హాయిగా నిల్చుకను | గాంచనగునె
జనులపాలించు పి | చారభారము గాని
నిశ్చింతముగ నిల్లో న | నిల్పనగునె
నియమిత కృత్యముల్ | నెఱవేర్పుటే గాని
యిచ్చవచ్చినయట్టు | లుండనగునె

గీ. పరిశ్రమించి శ్రమంబులను గన | పలదగునె
చేయు పల్కు లన్నియు | చూడవలయు
ననుల నిక్కి సాఫల్య | మగునట్టి
భాగ్యలాభంబు గలుగ | దెవ్వరికి నైన.

ఈ హేతువు చేతనే మన కన్నఁ దల్లులన్నిధా భావింపవలసినచ్చినది.

జయ—మిత్రమా! అట్లనుటన్ కాదు. జనాభారంబున ధరాపరిపాలనాభారము వహింపజాలకున్న జనకుని సౌఖ్య మారయుము, సర్వస్వ పరాయణునివలె నీసౌఖ్యమే జూచుకొనుచుంటివి.

జయం—ఒక్కొక సమయమునందు జనకునియభిమతి మీఱి దేహమువలయు ననియు, నాతనికి సంపూర్ణవిశ్రాంతి కలుగవలయు ననియు

దలంచుచుండు కాని మన యాంవిహారములకు మనస్వేచ్ఛకు
భంగము కలుగునని సందేహించుచున్నాను.

జయ—శాస్త్రపరిపాలన మొనరించుచున్న స్వేచ్ఛావిహారమునకు
భంగము గలుగునా?

జయం—కలుగదా? స్వతంత్రస్వేచ్ఛగ మనము కలసికొనగలమా?

జయ—ఏల? (సగర్వముగా) జయంతమహారాజా [illegible] యొక్క మ
[illegible]

జయం—[illegible] శాస్త్రజ్ఞానమాహాత్మ్యమనిపి
న్నటు [illegible] నేను [illegible] మాసిం
[illegible] విశ్వస్త
[illegible] అదే
[illegible].

[illegible]

జనపాల—[illegible]
[illegible].

జయ—[illegible]?
[illegible]

([illegible] చును.)

జయ—[illegible] గదా!

జయ—[illegible] చును.

[ప్ర[illegible]]

నన—(నమస్కరించుచు) [illegible] దెంచెనట.

జయ—సమయము కాదని చెప్పుము.

జయం—ఏల?

జయ—వేశ్య లేకార్యమొనర్చి [illegible] ధనసంపా[illegible] [illegible]. మనలదర్శిం చుటవలన దన కేనో[illegible] లాభము గలుగగల[illegible] [illegible] దానియు[illegible] ము. కావున యిపుడు సమయమునకు [illegible] [illegible] మనకనేకవిషయ [illegible] [illegible]. సప్త [illegible] నా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] లేదా? [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] యువునాని వచ్చి [illegible] [illegible]?

[illegible]—[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]? [illegible] [illegible]! [illegible], [illegible] కే [illegible] వేశ్యయు యి[illegible] [illegible], [illegible]? [illegible], [illegible] [illegible] లేదా? నా [illegible] [illegible] కు [illegible] [illegible], యింకి [illegible] [illegible] [illegible] వేయుదము. [illegible] [illegible] లేదు.

[illegible]యు—వలదు, వలదు. [illegible] [illegible] నా [illegible] [illegible] ఖ లేదు.

దలంచుచుండు కాని మన యీవిహారములకు మనస్వేచ్ఛకు భంగము కలుగునని సంశయమందుచున్నాను.

జయ—రాష్ట్రపరిపాలన మొనరించుచున్న స్వేచ్ఛావిహారమునకు భంగము గలుగునా?

జయం—కలుగదా? ఇంతస్వేచ్ఛగ మనము కలసికొనగలమా?

జయ—ఏల? (పరిహాసముగా) జయంతమహారాజావారు యింక మమ్ము దరిచేరనీయరుగాబోలు.

జయం—అదిమాత్రముకల్ల. జయపాలుఁడు ప్రధానామాత్యుఁడైనపి మ్మట వానినిసాంగత్యలాభముననే నేను భూపాలపద మాసించెదనుగాని యటుగానియెడ నాతనితోగలచెలిమి విధ్వస్త మొనరించురాష్ట్రపాలనమున కెన్నఁడు సమ్మతింపను. అదే వనపాలుడేలకో యిట్లరుదెంచుచున్నాడు.

[ప్రవేశము :-వనపాలుఁడు]

వనపాలు. (నమస్కరించి) దేవా! ద్వారకముకడ నొకవేశ్యాంగన దర్శన మపేక్షించి నిలచియున్నది.

జయం—నను దర్శించుటకా? లేక జయపాలుని దర్శించుటకా? పొమ్ము. ఎందులకో కనుగొనిరమ్ము?

(వనపాలుఁడు నిష్క్రమించును.)

జయ—ఇపు డీవేశ్య యిట్లరుదెంచుటకు గల హేతువెద్దియోగదా!

జయం—వనపాలుఁడరుదెంచినఁగదా. తెలియును.

[పునఃప్రవేశము వనపాలుఁడు.]

వన—(నమస్కరించుచు) తమ్మిరువురను దర్శింపనరుదెంచెనట.

జయ—సమయముకాదని చెల్పుము.

జయం—ఏల?

జయ—వేశ్య లేకార్య మొనర్చినను ధనసంపాదనకొఱకు. మనలదర్శించుటవలన దనకేదోలాభము గలుగగలదనియే దానియభిమతము. కావున యిపుడు సమయమీయకుండుటయే యుక్తమము. మరియొకవిషయ మాలోచింపుము. సదభిప్రాయముతో మనల నామెజూచుటకు సంకల్పించుకొని యున్నయెడల నీపూదోటలో దర్శింపనరు దెంచుటకంటె, ఈయేకాంతసమయమున నరుదెంచుటకంటె, హెచ్చుసమయములేదా? గావున నీమె యేదో దురభిప్రాయముతో నరుదెంచియుండుననుట స్పష్టపడుచున్నది. ఇంతియెగాక, యీ వేశ్యాంగనను లోనికి రానిచ్చితిమేని, లోకములోన, భూపాలుఁడును మంత్రికుమారుఁడును యుపవనమున విశ్రమించుట కనుమిషచే నచటకేగి వారకాంతల నచటికి బిలిపించి, వారితో గోప్యవర్తనమున దగిలియుండిరనుప్రతీతి వ్యాపింపగలదు. ఎట్టియపఖ్యాతియు రాకుండగనే యుండవలయునుగాని వచ్చిన యంతనింతటఁబోవునా?

జయం—ఏమి? నీయపూర్వజ్యోతిషము! ఇంతమాత్రమునకే పెక్కులగు యనర్థములు సంభవించునా? అంతమాత్రముననే లోకులనుమానింతురా! అట్టిలోకము, యీవరకే ఆవేశ్యను యుపవనద్వారమునొద్ద జూచినంతనే, యనుమానింపకుందురా? నీవెట్టియపవాదువచ్చునని భావించియుంటివో యది, యీవరకేవచ్చియుండలేదా? నాయభిప్రాయమేమన; వచ్చిన యామెకు దర్శనమొసంగి, యింకనీవెన్నడిచటికి రావలదని హెచ్చరించి పంపివేయుదము. ఇంతమాత్రమున ప్రమాదములేదు.

జయ—వలదు, వలదు. ఇక్కార్యమునకేలకో నామన మంగీకరించుటలేదు.

జయం—మిత్రమా! నీ పిట్లాటంకపరచుటలోగల నీయభిప్రాయ మవగతమగుట లేదు.

జయ—నాయభిప్రాయమా? ఏమున్నది? యువరాజచంద్రుడు యేకతమున నొకయుపవనమునందు నొక్కజనునకు, అందునొక కాంతకు, కాంతయనిన సామాన్యకాంతకుగూడగాదే వార కాంతకు దర్శనమొసంగుట విరుద్ధాచారమనియే. ఇంకను స్పష్టీకరింపుమందువా? నీకామెకు సందర్శనమొసంగవలయునని యున్నచో దర్బారులోని కుదయమున రమ్మని జెప్పిపంపుము.

జయం—నీపల్కులతీరుజూడ నామెనుగాంచి యుబ్బిపోవువాడనగుదు నేమో యని నీవు సంశయించుచున్నట్లు తోచుచున్నది. అట్లైన్నటికిని గాజాలదు. ఒక్కక్షణములోననే యామెను బంపివైచెదను. వనపాలా! ఆమెను గొనిరమ్ము.

జయ—మిత్రమా! అట్లైన నే నరుగుటకానతియిమ్ము. ఆమెవెడలి నపిమ్మట మరలవచ్చెదను.

జయం—మనలనిరువురను సందర్శింపగదా యామె యరుదెంచినది? ఇపుడునీవేగెదవా? వలదు. వలదు. ఇట నన్నొంటిగానుంచి నీవేగదలంచితివా? వలదు. వలదు.

[ప్రవేశము, మోహిని; వనపాలుడు]

వన—వారే యువరాజచంద్రులు. మోహినీ! పోయి వారిని దర్శింపుము.

మో—(స్వగ) ఆడబోవు మహానాటకమునకు ప్రస్తావనమైనది. ఇంక నాచాతుర్యముఁ జూపుచు నీవువిధమాంకమాడవలయును. అనంతరకథావిధానమున కాజగన్నాటకసూత్రధారుడేకలడు. (యువరాజును సమీపించి) ప్రభువరా! నమస్కారములు. సచివాగ్రణీ! వందనములు.

ప్రథమాంకము.

జయ—నీపేరేమి? ఇట్లేల నీయుపవనంబున కరుదెంచియుంటివి?

మో—నన్ను మోహినియని బిలచుచుందురు. తమ్ముదర్శించి నాజన్మము చరితార్థము గావించుకొనుటకు.

జయ—నీవరుదెంచినకార్యము ఫలించినదిగదా! ఇంకక్షణమైన నిట నిలువక వెడలిపొమ్ము.

మో—(స్వగ) పలుకులకేని యెడమీయక నీజయపాలుఁ డడ్డుదగులుచున్నాడు. పానకములోని పుడకవలె నీతఁ డడ్డురాకున్న నీవరకే నే నరుదెంచినకార్యము ఫలించియుండును. కానిమ్ము. విడువక యత్నించిచూచెదను. (ప్రకా) సచివాగ్రణీ! నాయరుదెంచినకార్యములలో నొక్కటిమాత్రమే ఫలించినది. కాని-

జయ—ఆ రెండవకార్యమేమి?—

మో—దేవరకు నా గానాభినయముల జూపి వారిచేమన్ననలందవలయునని.

జయ—శాస్త్రాభినయప్రదర్శనమున కింతకంటె తగినయదను నీకు లభింపలేదా?

మో—సచివాగ్రణీ! తమరేయటుబల్కిన నే నేమనగలదానను. సాయంసమయమున, ప్రకృతిదర్శనీయమై యత్యంతసంతతామోదమొనగూర్చుసాయంసమయమున, చల్లనిపిల్లవాయువులు సౌరభయుక్తములై వీచుచు దేహంబులకంతుదరిలేనియానందమొసంగుసమయమున, యుపవనమున, యరవిరిసినపూలనుండి ఘుమ్మని లేచు పరిమళయుక్తప్రసూనసంయుతమగు నీయుపవనమున, కడుంగడు సంతసంబున కడుపునింపుటచే నోరూరకొనదనుసామ్యమును రూఢిసేయుచందంబున నవ్యక్తమధురస్వనంబున గానమొనర్చుపికావళులతో నొప్పారు యీపుష్పవనంబున, అమితోత్సాహపరవశులైయున్న మీచెంత నాగానా-

భినయములజూపుటకు యింతకంటె మంచియవకాశములభిం
చునా? కల్ల. కాదు కాదు. ఇదియే తగినసమయమని తలం
చితిని. తమరిపుడు సమయమీయవలనుపడదనిన వెనుకకుమ
రలుదును. మరియొకప్పుడు దేవరవారిసందర్శనార్థ మరుదెం
చెదను.

జయ—శీఘ్రముగాపొమ్ము. ఇంకెపుడును యిటురాకుండుము.

జయం—మిత్రమా! (అప) ఈచెడిపె నిపుడుపొమ్మనిన మరియొక
పరివచ్చును. అట్లురానిచ్చుటకంటె నిప్పుడే యొకపాటపాడించి
యేదోమనకుదోచినదొసంగి పంపివేయుదము.

మో—(స్వగ) జయంతజయపాలురకుగలస్నేహము ధ్వస్త మొనరిం
చినందులకు భూపాలుఁడొసంగ ప్రకటించినధనమునేగాక, యీ
జయంతకుమారుని నావలపువలలోఁదగుల్కొనజేసి హాయిగా
సుఖింపగలనని తలపోసితినిగాని నాతలంపులకెల్ల నీమంత్రికు
మారు డడ్డువచ్చుచున్నాడు.

జయ—(అప) వలదు. వలదు. ఈమెపల్కులు యథార్థములని భా
వింపకుము. నిలువెల్ల కల్లయగు నీవెలయాలు నిక్కమముగా
దనవిద్యాతిశయము జూపుటకే యరుదెంచెనని తలంచితివా?

జయం—(అప) మిత్రమా! నీకు వీరిపై నింతద్వేష ముదయించుటకు
గలకారణము?

జయ—(అప) వీరిగుణప్రవర్తనాదికములే.

ఉ. రూకరయొసంగుమాత్రమున। రోగుల హీనుల పెద్దరోగులన్
జేకొని యాదరించెదరు; । సిగ్గుబిడంబుల నొక్కరూక కో
పోకకొ విక్రయించి తమ। పొట్టకుబెట్టక నిద్రపోరు; నే
వాకొనజాల వీరిగుణ। వర్తన లిట్టివటంచు మిత్రమా?

ఈవేశ్యాకాంతలయందీదుర్గుణముకలదు. ఇదిలేదని వక్కాణించుటేల?

పుడమిపైగల దుర్గుణసముదాయమంతయు వీరియందు మూర్తీభవించియుండును.

జయం—కానిమ్ము. నీయభిప్రాయానుసారముగ నీమెనిప్పుడే బంపివేయుదును. (ప్రకాశముగా) మోహినీ! నీవిప్పుడరుదెంచితివి. వృథా నినువెనుకకు బొమ్మనుటకు మనస్కరింపకుండనున్నయది. నీగానాభినయముల దిలకించుటకు దగినయవకాశము లేదు, గాన నిప్పటికీముత్యములహారమును నాయొసంగు కానుకగా గ్రహించి సంతుష్టినొందుము. (అనియొసంగబోవును)

మో—(తీసికొనక) పోనిండు. ఇపుడుగాకున్న మరియొకప్పుడు దేవరసందర్శనార్థ మరుదెంతును. ఇపుడు నాకీబహుమానముగూడ వలదు. అప్రమత్తులగు నటకుల కభిమానముపెంపుననొసంగు సువర్ణపతకముల భాతి నియ్యదియు నిరర్థకమగునుగదా? తమకు దీరికగలయపుడు నావిద్యాప్రవీణతజూపి యపుడే తమమన్ననలందెదను.

జయం—మరలరానేల, ఒక్కపావుగడియలో నీవిద్యజూపుము?

జయ—(స్వగ) మూషికము మార్జాలముదాపునకే బోవుచున్నది. ఎట్టి యనర్థముగలుగునో? అరే! నిష్కారణముగా వామనేత్రమదరుచున్నది. కుడిభుజ మదరుచున్నది. నేత్రమదురుటవలన నష్టము. భుజమదరుట శుభసూచకము. చిత్రముగానున్నదే.

మో—(నమస్కరించి) అనుగ్రహింపబడితిని. (శ్రావ్యముగాబాడుచు నభినయించును).

జయం—తన్వీ! నీగానామృతము న న్ననవరతసంతోష వారాసిలో నోలలాడించెను. (మరియొక ముత్యములహారమును గూడ గలిపి బహుమానమొసంగ మోహిని స్వీకరించును.)

జయ—మోహినీ! నీవరుదెంచిన కార్యము ఫలించె నికతడయిక గృహా భిముఖవగుము.

మో—అమాత్యకుమారా! నే నరుదెంచినకార్యము దీరినపిమ్మట గూడ నిటకాపురముందునా? యువరాజచంద్రమా! అనుజ్ఞ దయచేయుఁడు.

జయం—మంచిది. సంతోషితవై యరుగుము.

(మోహిని యించుక దూరమేగి జయపాలునివైపు జూచుచు రమ్మని సైగచేయును.)

జయ—ఇప్పటికీ పిశాచమువదలినది.

జయం—మిత్రమా! వారిని నీవింతగా నిరసనభావమునజూచుటతగదు సుమా! ఏలనన వీరివలననేగదా గానాభినయము లంతరింప కుండ నీభూవలయమున నిలిచినవి. అదే యామె వెనుదిరిగిజూచుచు నినుబిలచుచున్నది.

జయ—పిలువనిమ్ము. మొత్తుకొననిమ్ము.

(నేపథ్యమున) మంత్రికుమారా!

జయం—మరల నిన్నే బిలచుచున్నది.

జయ—పిలువనిమ్ము. ఇంకను పిలువనిమ్ము. పిలచినమాత్రమున పోవుటకిందెవ్వరు సిద్ధముగానున్నారు.

జయం—ఎందులకు బిలచుచుండెనో కనుగొనగూడదా?

జయ—ఆచెడిపెకు నాతో నేమిపనియుండును. ఒకానొకవేళ నాపెకు నాతో బనియున్నను నాకాపెతో నిమిత్తములేకుండుటచే పోనగత్యములేదు.

జయం—అగత్యమున్నదని పల్కుటలేదు. నీవేగి యామెనింకెన్నడు యిచటికి రాకుండునట్లొనర్చి సాగనంపుము.

జయ—అందులకు వనపాలుడుండెగదా?

(తెరలో) మంత్రికుమారా !

జయం—అదే మరల పిలుచుచున్నది పోయిరమ్ము.

జయ—మిత్రమా ! వలదు వలదు. న న్నాకులటయొద్దకు బొమ్మని చెప్పకుము. ఇంకొకసారి చెప్పినచో నీయానతి తిరస్కరింప జాలక పోయెదననియే దలంపుము. అందుమూలమున నెట్టియ నర్థము లుత్పన్నములగునో యెవ్వ డెఱుగును. నిర్బంధింపకుము.

జయం—ఒక్కపరి పోయివచ్చుటకు సంకోచించుచుంటివా ? ముమ్మా రుపిలచినను పోకుండుట ధర్మమా ! పోయిరమ్ము (తనలో) ఈతఁడు ఆమె బిలచుచున్నను యేలపోకుండెను. నిక్కముగా నామెపై ద్వేషమా ! లేక ప్రేమమా !

జయ—మరలమరల జెప్పుచుంటివి. ఎట్లు గానున్న నట్లగును. కానిమ్ము పోయివచ్చెదను.

(నిష్క్రమించును.)

జయం—ఆపడుపుపడంతి యీతని నెందులకు బిలిచియుండును. ఈత నికీమెతో నీవరకే పరిచయముండెనా ? ఉండియుండవచ్చును. ఏమియు లేకున్న ముమ్మారామె యీతనిబిలుచుట కేమి హేతువు...(ఆలోచించి) కాదుకాదు. ఈతఁడట్ట వాఁడుకాడు. ఆమె తా నరుగెంచిన కార్యమున కీతడడ్డుదగిలి యుండెనని దలపోసి యాతని లోబరచుకొన మాటలాడ బిలిచియుండు ను...ఇదియేనిక్కవము. ఇంక నాతన్వి ఒనుదెంచిన కార్య మేమున్నది. నాపాత్రపక మాశించియే యుండుటకంటె నీవెల యాలి కియ్యోడగలకార్య మేముండును. ఈజయపాలుఁడు దనకు వశ్యుఁడైనచో దనకు నాపాత్రపకము లభించుట నిముస ములోని పనియని దలంచియుండును. ఏటికీవెఱ్ఱియాలోచన లు? ఆతనివలన సర్వమును దెలియగలవు.

[ప్రవేశము—జయపాలుడు.]

జయ—ఎంతమాయలాడి. దరికిబిల్చి దాసరీ నీకన్నులొట్టయనునట్లు జేసినదిగదా...ఒక్కనిముషమైన నిలువకుండ పరుగిడినది. లేకున్నచో చక్కగా బుద్ధిజెప్పియుందును.

జయం—(సమీపించి) మిత్రమా! వచ్చితివా! ఆమెను తోట దాటించితివా?

జయ—ఒక్కనిముసమైన నిలువక పరుగిడెను. లేకున్న ప్రియశఃనే నామె నీలోకమునుండియే దాటించి యుండును.

జయం—నిన్నెందులకు బిలిచినది?

జయ—ఏమియును లేదు.

జయం—నీతో మాటలాడకయే వెడలిపోయెనా?

జయ—అటులనే తలంపవలయును.

జయం—అనగా నీతో నామె యేమనినది?

జయ—అనుటకేమున్నది. దరికిబిలిచి దాసరీ నీకన్నులొట్టయనినది. వడ్లగింజలో బియ్యపుగింజయని పల్కి పరుగిడెను.

జయం—అనగా?

జయ—ఆమె యక్కరములను తూ, చా, తప్పక జెప్పితిని.

జయం—నాయొద్దగూడ కొంతమరుగు పరచుచుంటివి.

గీ. పసితనమునుండి యొక్కటే । ప్రాణి, రెండు
మేనులందున గలయట్లు । మెలగుచుంటి
మట్టిచో నీవునాపెవా । క్యాళినిట్లు
దాపరి కమాచరింపగా । దగునెచెపుమ.

జయ—నాపల్కులయం దిసుమంతయు నసత్యము లేమ. ఆమెనోటి నుండి వెలువడిన ప్రతియక్కరమును నీకుదెలిపితిని. అంతనే నాగ్రహముజెంది గద్దించుచుండగా కాలికిబుద్ధిజెప్పిపరుగిడెను.

ప్రథమాంకము.

జయం—ఎంతకట్టుకథ బన్నితివి!

జయ—(స్వగ.) ఇదేమి యీతడిట్లనుచున్నాడు.

గీ. మున్ను నేనేది బలుక సమ్మోదముగను
నదియొనిక్కమౌనని మది । నరయువాడు
నిక్కమము దెల్పుచుండగా । నేడువిశ్వ
సింపడేలకో హేతువ్వా । హింపబడదు.

[ప్రకా] పోనిమ్ము. ఆలతాంగి నాతో నేమనిబల్కినదని జెప్పిన నీవు విశ్వసింతువు ?

జయం—ఇదేటిప్రశ్న ? నేనేది విశ్వసింతునందునో యదియే నీవు
చెప్పదలంచివి గాని యామెపల్కుల జెప్పవుగదా?

జయ—నిక్కమము దెలిపిన నమ్మకుంటివిగదా?

జయం—ఇంకను పరిహాసమేనా ! ఇంతవాగ్వాదమెందులకు. నేనామె
పల్కుల నీకెటిగింప ననుము. నిన్ను బాధింతునా? ఊరక లేని
పోని యసత్యములాడి కోపము దెప్పింపకుము.

జయ—సత్యమే వచించుచున్నాను. ఈవిషయమటుంచుము. ఎన్న
డైన నీతో నసత్యమాడి యుంటినా ?

జయం—ఇంకను నదియేప్రసంగమా?

జయ—(స్వగ) ఈతనికి కోపమువచ్చుచున్నది. మరియొకమార్గము
ద్రొక్కిజూచెదను. మిత్రమా ! ఆలతాంగి నిను నీరాత్రికి దన
గృహమునకు దోడ్కొని రావేడినది.

జయం—ఛీ! వదరకూరకొనుము. పరులెవ్వరైన విన్న పరిహాసింతురు.
ఇంతకుత్సితుడవైతివేమి! ప్రాణమిత్రుఁడని పేరుపెట్టుకుంటివే.
ఇదియేనా మిత్రత ?

జయ—నిష్కారణము నాపై యలుగకుము. నాపల్కుల యథార్థ
మామెవలనే యెఱుంగుము.

జయం—ఇంతమాత్రమునకు సాక్ష్యములు గావలయునా? ఇంతటివా డవైతివా?

జయ—ఆకులట నిచ్చటి కీడ్చుకొనివచ్చెద. నాసత్యమును ఋజువుచే సికొనియెదను.

జయం—ఊరకొనుము! నీవంతటి ధీశాలివి గావచ్చును. నీగుణాగుణం బులు నేటి కీవారవధూటిమూలమున తెల్లమయ్యెను. పట్టప వలుపన్యాసవేదికలపై సంతతధారావృష్టిగా వేశ్యలబసెడి ట్టుచు రేయియందు ముసుంగువెట్టికొని పణ్యాకాంతలగృహం బుల కేగి వారిపాదములపై బడి పెక్కువిధముల దమ్మనుమ న్నింప బ్రార్థించుచుండుమహానుభావు లెందరో యుందురని వింటిని. కాని, నేటివరకు నట్టివారినిజూచి యుండలేదు. అట్టి వారు బహిష్కారమునకు దగుదురుగాని సన్మానమున కర్హు లగుదురా? కాన నీవు యింకముందు నాకు నీమోము జూప కుము.

జయ— (అనుబంధము.)

జయం—ఇంకనైనను సరియైనమార్గమునకు రాకుంటివేమి? నిముష మైన జాగొనరింపక వెడలిపొమ్ము—

జయ— (అనుబంధము.)

జయం—బాగుగానున్నది. ఇట్టినీచాత్ముల నెంతత్వరలో నెడబాసిన నంతమంచిది. ఇచట గూర్చుండి నీయిచ్చవచ్చినట్లు విలపిం పుము.

(నిష్క్రమించును.)

జయ— (అనుబంధము)

ఇంకేమి సేయువాడను. ఎంతకును నమ్మడాయెను. ఆహా!

సీ. పిలచినమాత్రాన । వేవేగ పొమ్మని
బలవంత మాతడు । పరుపనేల
బలవంత పరచిన । పాడిగాదని పల్కి
మందలింపక ప్రాలు । మాలినాడ
వెడలి యకార్యంబు । వేశ్య యొనర్చిన
విరచి కట్టకనేల । విడచినాడ
విడచినంధులకెదో । విధముగా కల్లల
బలుకక నిజమేల । బలికినాడ
గీ. ఇపుడు దలపోసి చింతిల । నేల మున్నె
చెడుగుదలపోసియును యేల । వెడగు నగుచు
దరలిపోవక యిచటను । స్థిరతనిలచి
యుంటినోదలపోయ లేకుంటిగాదె.

అతి సునిశితమైయుండు నామనంబు నేడిట్లు వికలత్వమొందుట విధి ప్రాబల్యమువలననే గాని వేరొండుగాదుగదా? కానిమ్ము. ఆపరాత్పరుఁడెట్లు భావిచరిత్రమును నడపునోగదా? (నిష్క్రమించును.)

[పునఃప్రవేశము—మోహిని.]

మో—భళీ! నానేర్పున విరలకుఁ దీరని వైరముగల్గించితిని.

గీ. ఆరయ జయంతజయపాల । మందు నేను
జూపవలసిన చాతుర్యమున్ । జూపి కలహ
బీజమును నాటియుంటి నీ । విధముగాను
తక్కుగల యంకముల గల్గు । తత్ఫలంబు.

భూపాలున కీవృత్తాంతము చెప్పి నా బహుమానమును గొని చనెదను.

నిష్క్రమించును.

ఇది ప్రథమాంకము.

జయంతజయపాలము

ద్వితీయాంకము

ప్రథమరంగము.

భువనమోహిని శయనాగారము.

భువ—

ఉ. ఏటికి దాపరించె నిత । డెవ్వడు బిల్వగ వచ్చె నిన్ని నా
ళ్లేటి కుపేక్షసేసె ; ముసు । పెన్నడు లేనటు నన్నుజూడ యా
రాటముగల్గెనొక్కొ ; యను । రాగముపుట్టెనో ; జాలితోడ నా
పాటుదలంచి గావగ కృ । పాపరతం జనుదెంచినాడొకో.

ఇన్నివత్సరములవర కాతనినే స్మరించుచు యాతనికొరకే బెంగగొని
నాయెలజవ్వనమంతయు నేలపాలు గావించుకొందుననియే తలంచి
యుండెగాబోలును. పాపము. నన్నుమరచి తానున్నపుడు నే నాతని
మరచి నామదికెక్కిన యామేదరనాయకునితో సుఖించుచుంటిని.
ఇన్నిదినములు నాపైనైన జూడనందుల కాతని జూడకుండవలయున
నియే భావించియుంటిని గాని నేటితీరు జూడగా నయ్యది యసాధ్య
మైనట్లు దోచుచున్నది. ఎంతయో వింతగ నీశయనాగారమంతయు
నలంకరించిరి. ఈదినమున నన్నా జయంతునితో గలుపుటకు నిర్దే
శించియుండుటవలననే యీవింతశృంగారము తాండవించుటకు గల
కారణము. అటులైనచో నామేదరనాయకునితో గూడుట కవకాశ
ములభింపదేమో! అయ్యో! ఆతనిగూడ కోల్పోదాను. ఈతనికొరకై
నేవలచి వలపించుకొనువానిని త్యజింపనగును.

గీ. గళమునందున సూత్రంబు । కట్టి గాని
నన్ను జూడక యిచట నే । నున్నయట్టి
దలపకుండిన వానికై । వలచియున్న
వాని విడువంగ దలపోయ । భావ్యమగునె.

అట్లొనర్పజాలను. ఎటులైన నామేగరనాయకుని నేడు గలసికొని సుఖింతును. గాని, యీ జయంతునితో నొక్క ఘడియయైన గడుపను. నాయభీష్ట మీడేర్చుకొనుట కనువైనమార్గ మన్వేషించెదను.

(నిష్క్రమించును.)

ద్వితీయరంగము.

భువనమోహిని శయనాగారము.

[ప్రవేశము—జయంతుఁడు.]

జయం—పరిణయమైనది మొదలింతవఱకును రాకున్నందులకు మామగారికి క్షమాపణ జెప్పుకొనుట యైనది. ఇందులకై నావలపులపంటయగు భువనమోహినికి దగిన సమాధానమెట్లు సంగగలనోగదా? నైజముగా స్త్రీ లనుమానపీడితలు. ఎంతగా వచించినను నిట్టిపరిస్థితులందు నమ్మకముంచరు. ఇంత రాత్రియైనను యీమెరాకున్నదే! నిక్కముగా నాపై కోపగించి యిన్నిదినములు నే నుపేక్షజేసినందుల కనువైన దండన మొనర్ప సంకల్పించుకొని యీరీతిని జాలమొనర్చుచుండెనా? కాదు. పొరబడుచుంటిని. ముగ్ధయగుటచే సిగ్గున నింతవఱ కూరకొనియుండునేగాని యన్యముగాదు. అదే! సఖీపరివృతయై చనుదెంచుచున్నది నావలపులపంట.

[ప్రవేశము : భువనమోహిని—చతుర.]

చతుర—అమ్మా! ఇంకను సిగ్గుపడెద వెందులకు ? అదే విభుడు నీ యాగమన మపేక్షించుచుండెను. ఇంక నాకు సెలవు.

(నిష్క్రమించును.)

(భువనమోహిని దూరముననే నిలిచియుండును.)

జయం—(స్వగ) పిలువకుండ సమీపించిన నేమని భావింతునో యని యటనిలచెను. (ప్రకా) ప్రియా! దూరముననే నిలువంబడి తివేమి ?

భువ—(స్వగ) కథా కదనమున కుపక్రమించెను. ఈతని బారినుండి తప్పించుకొనుట సులభసాధ్యమగునో కాదో గదా ?

జయం—

ఉ. ఏటికుపేక్షజేసెదు నిశేశుని చెంగట సిగ్గునొందగా
నేటికి జేరరమ్ము చల! మేలను కౌఁగిలియిమ్ము; చూడుమా
వాటమెటొంగి మన్మథుడు! వాడిశరంబుల దేహమందునన్
నాటి పరాభవించెలల!నా యికనైనను నన్ను బ్రోవుమా !

ఇన్ని దినంబులవరకు రాకుంటినని కోపగింపకుము. విధికృత మ్మగుటచే రాజాలనైతిని. ఇకముందు నే జెప్పుటెందులకు నీవేప్రత్యక్షముగా జూడగలవు. ఒక్కనిముషమైన నిన్నెడబాయను. (సమీపించి చేయి బట్టుకొనబోవును.)

భువ—(తప్పించుకొని), ఇన్నిదినములవఱకు మిమ్మాదరించి లాలించి కేళీవిలాసముల దేలించినముద్దుగుమ్మ లెందరోయుండ నే నెందులకు ?

జయం—ఏమంటివి ? మున్ను నను లాలించి దేలించినవారలా! వారెల్లరు నీ కాలిగోటితోనైన సరిపోల్పదగరు.

భువ—అటులైన నిన్నిదినములు వారితోనుండనేల ?

జయం—నిక్కము వచింపుమందువా? నీ త్రిజగన్మోహనరూపము నీవరకు గనియుండకపోవుటచే.

భువ—అయ్యది నాతప్పిదమేనా? కట్టుకొనిన భార్యగదాయని కని కరముంచి యాదరించవలసియుండగా నిన్నుజూడకపోవుటచే నందగత్తెవు కావని యితరులతో నుంటినని జెప్పుచుండిరా?

జయం—గత మింక మరచిపొమ్ము.

భువ—మరచియేయున్నాను. మరువక నేనేమిజేసితిని. రారమ్ము. ఏలుకొమ్మని వార్తలబంపితిని. అత్తమామలచే జెప్పించితిని. వేయేల చేయదగినప్రయత్నము లన్నియును జేసి జేసి వేసారితిని. అవన్నియును మరచి నావిధి యిట్లున్నది గదా యని వల వల కన్నీరు రాల్చుచు యిట్టి కరాభవమొందియు నీ తుచ్ఛజీవ మింకను దేహమును వదలకున్న దేమని తలంచుచు క్షణమొక యుగముగా గడపితిని. అన్నియును మరచితిని. మరువకయే యున్నచో నయ్యగారు గ్రామసంచారమేగిన నమ్మగారు దేశసంచారమరుగునను సామెత రూఢిచేసియే యుండవలయునుగదా?

జయం—ఇఁక ముందుసంగతి దలంపుము.

భువ—ముందేమున్నది? తమముందు నేను. నాముందు తమరు. ఇంతకంటె యేమున్నది. క్షణక్షణనూతనవిలాసములతో, దిన దినైకనూతనభోగములతో, నత్యంతసంతోషముగా, బ్రహ్మానందపదముగా సుఖింపవలసినదినము లన్నియు గతించినవి. ఆజవ్వన మంతరించినది. ఇఁకముందు లోకమున మనచరిత్రమే యాదర్శకముగా గొనుటయున్నది.

జయం—నాయభిప్రాయ మదిగాదు. ఇంకముందు రోహిణీసుధాకరుల పోల్కి—రతీమన్మథుల చందమున—

భువ—అంతతో నాగుడు. వారు త్రిదశులు. అందుచే వారి యొల జవ్వన మంతరింపదు. మనకో యేమున్నది. ఒకక్షణముగడచిన యేనుగతలయంత ముదిమి నెత్తిపైబడును. అట్టి మనము వారివలె నెట్లుందుము.

జయం—వారివలె నన్యోన్యప్రేమపాశబద్ధులమై—

భువ—అబ్బా! ఏమంటిరి? ప్రేమపాశములా? వాటిచే బద్ధులమై యుందుమా? ఎంతమాట! ప్రేమలతాబద్ధులు భార్యను పుట్టినింటికడ దిగవిడచి పరకాంతలతో యిచ్ఛవచ్చినవారలతో యథేచ్ఛముగనే భోగింతురుగదా?

జయం—ప్రియా! మాటిమాటికిని నాయపరాధమే యెంచుచుంటివి. ఇయ్యది భావ్యమా?

ఉ. ఓరమణీ! నినువ్విడచి । యుండిన నాయపరాధమోర్చి యి
ట్లారడిసేయనేల, క్షణ । మైన యికన్విడనాడనంచు నీ
పేరున బాసజేసెదను । పేరువిధంబుగ నెంచబోక నీ
మారు ప్రసన్నచిత్తవయి । మారుని జృంభణ మాపు వేగమే.

సీ. ఇంక ముందు నీమాట । కెదురాడ కేవేళ
సంచరించెదనో శ । శాంకవదన!
ఇంకముందు నినువినా । నెవ్వారినైనను
ప్రేమింప సుమ్మి యో । వెలదిమిన్న!
ఇంకముందు నెన్నడు । తృటిమైన మెడబాసి
నిలువకుండెద నో స । నీలవేణి!
ఇంకముందు నీమాన । నెప్పుడు దాటక
నడచెదనో రతి । నంపుబొమ్మ!

గీ. పెక్కునుడులేల బల్కగా । వినుము నాదు
ప్రాణపంచకమునుగూడ । వలయునెడల

సీదుహ స్తమున నిడెద । నిక్కువముగ;
వలయు నెడ బాసచేసెద । వనరుహాక్షి.

భువ—అవసరమున్నచో- చేయగలిగియున్నచో-నంతకంటె నెక్కు వయే చేయగలరు. పూరుషు లంతటివారుగారా ?

చ. సరసవచోవిలాసముల । చానల లాలనజేసి హర్ష సా
గరమున దేలియాడి తమ । కార్యము దీరినయంత పూరుషుల్
తరుణుల మోసగించి తమ । దారిని పోదురు; యిట్టివారి నే
వెరపున నమ్మగానగు న।వీనప్రియుల్ పురుషాళిగారొకో.

అదనును బట్టి నీవింతదాన వంతదానవని పొగడి- నీసరివారు లేరని ముఖస్తుతులొనరించి- దమయక్కరదీర్చుకొని-పిమ్మట మోముజూపు టకైన సమ్మతింపకుందురుగదా? అదనునజేసిన యొట్టుసత్యము లాప దమొక్కులవలె తరచుగా పురుషులకు మరపువచ్చుట సామాన్యమే-

జయం—సామాన్యమైన గావచ్చును గాని నేనుగూడ నట్టివాడనే యని తలంచితివా ?

భువ—(స్వగ) అప్పుడే యర్ధరాత్రము మీరవచ్చినది. ఇంకను యీతనితో వాగ్వాద మొనరించుచు గూరుచున్న యెడల జాలమొనర్చితినని నామనోహరుడు కోపగించునేమోగదా ? ఏమిసేయుదును. (ఆలోచనమభినయించి) ఒక్క చిన్ననా టక మాడించెదను. (ప్రకాశముగా) తమ్ముగూడ సామా న్యులలో నొక్కనిగా భావించుటలేదు గాని యేకారణముచే నైనను తమరుగూడ నట్టులే యగుదు రేమోయని సందియ ముదయించుచున్నది.

జయం—నైజస్వభావము మారుట దుస్తరము గాననిక్కట్టిసందియ ము దయింపవలసిన పనిలేదు. (దరికేగి) ప్రియా! ఇంకను నాపై ననుగ్రహము రాదా ? ఇంకనైనను నన్నానందంపజేయ-

రాదా ? ఎప్పుడెప్పుడని యిన్నినాళ్ళవరకు తపించుచున్న నన్నెంతయో ప్రేమతో నీ వాదరింతువని దలంచియుంటి నే! అట్టి నన్ను సంతోషపెట్టనక్కర లేదా ! నీయనుగ్రహ ము,లేని నాజన్మము వ్యర్థముగాదా ?

భువ—(స్వగ) నీజన్మము నిక్కముగ వ్యర్థమే. (ప్రకాశముగ) అం తవరకేల నిప్పుడు—

జయం—(చేయిబట్టుకొని) నిక్కమే. నీ యట్టిభువనమోహిని లభిం చిన నాజన్మము సార్థకమే యగునుగదా ! ఇంతలో నీవు నాయెడ ప్రసన్నవయినందుల కిదే బహుమానపూర్వకముగా ముద్దిడుచున్నాను. (ముద్దుబెట్టుకొనబోవును. భువనమోహిని దూరముగా నేగును.)

జయం—ఇంతలోననే మరల కోపమువచ్చినదా ?

భువ—కోపమున కవకాశమేమున్నది? నవ్వువచ్చుచున్నది. ఇన్నిదిన ములకు గదా ప్రియునిచుంబనమున నాచెక్కిలి తరింపనున్నది గదా యని సంతసించుచుంటిని గాని—

జయం—అట్టియెడ దూరముగా నేగితి వెందులకు? గాని యని యాగి తివేమి ?

భువ—ఇఁక ముందెన్నడును నన్నువిడచియుండరుగదా ? మాయవస రము దీరినపిమ్మట మరల వెనుకటి నాటకమేనా ?

జయం—ఎన్నడును విడనాడియుండను. వలయునెడ బాసచేసెదనం టినిగాదా ! నీ కీసందియమేల కలుగవలెను. నీచెప్పుచేతలలో మెలంగెదను. అందులకు దప్పిన దైవమునకు—

భువ—ఇందులకు ప్రమాణికము లెందులకు లెండు. ఎన్నివత్సరము లైన పురుషులు భార్యలనువిడచి బింకముతో నుందురుగాని యాడువారికట్టిబింకములసాగవుగధా?

(సవిలాసముగా సమీపించును.)

జయం—ఇప్పటికి గదా ధన్యుడనైతిని. (అని భుజముపై జేయివైచి శయనతలముచెంతకు దోడ్కొనిపోవును.)

భువ—నాథా! ఇంచుక తడవు విపంచిపై బాడెద నాలింతురా (స్వగ) ఈలోపుగా నీతఁడు పెద్దమ్మ యొడిలో జేరును.

జయం—నీ సంతోషమున కే నేల యడ్డుపెట్టవలయును. కాని యర్ధ రాత్రము మీరినది. త్వరలో వీణాగానము ముగించుము.

(శయనతలముపై జయంతుఁడు శయనించును. భువనమోహిని సమీపమునగల సోఫాపై గూర్చుండి గానమొన రించుచుండును.)

భువ—(కొంతకాలమైన పిమ్మట) నాథా! ఈకృతియెట్లున్నది?

జయం—(నిద్రమైకమున నుండును.)

భువ—నిద్దుర యావహించినది. (గుప్తముగానుంచిన చేరుమాలుదీసి) మత్తుమందునదడిపియుంచిననీరుమాలు వాసన జూపించెద గాక— రేపటివరకు ఈనిద్రయందే యుండును గాని మెలకువ రాజాలదు. (అఘ్రాణరించి) అబ్బా! బ్రహ్మరక్కసునివలె యెంతకును విడువడయ్యెను. అర్ధరాత్రి దాటినది. త్వరలో నేగకున్న నట కొంతసేపైన నుండుటకు వీలుండదు. నామనోహరుఁడు యీజాలమునకు కోపింపకుండునట్లు మంచిఫలహారములం గొనిపోయెద గాక——

(నిష్క్రమించును.)

తెరవాలును.

తృతీయరంగము.

భువనమోహినిసౌధము యెదుటనున్న బయలు.

[ప్రవేశము జయపాలుఁడు.]

జయ—

ఉ. హాయిగ భార్యకౌఁగిళుల। యందున నీవు సుఖించుచుండ నే
నీయెడ పూర్వమైత్రి మది । నెంచుచు నీచలిగాలి దెబ్బచేఁ
గాయము కంపమొందు నటు । గాసిలుచుంటిని "హేమహేంద్రవా
సాయనమోనమో" యని వి।చారముతోడ సఖావతంసమా!

నేఁడేలనో గాని కనులుమూత వడుట లేదు.

గీ. బడలి యున్నచో నిద్దుర। బట్టుననుచు
పలుకుచుందురే; అట్టిచో । వనములందు
నడచి శ్రమజెంది యెంతయో । బడలియుంటి
నైన నిద్రలేమికిని లో।నైతి నేడు.

నిద్రరాకుండుటయే గాక మన మేల కోయూరికయాందోళన మొందుచున్నది. తామరపాకు నందలి నీటిబిందువువలె మానసము స్థిరత్వము గనక చలించుచుండెను. దక్షిణనేత్రమును భుజమును యదరుచుండెను. అక్కటా! యిఁకముం దెట్టికీడుసంభవింపనున్నదో గదా! పరమేశ్వరుఁ డీజయంతజయపాలురకు యింకను యెట్టి సంకటములు గల్గింప సంకల్పించుకొని యుండెనోగదా?

(తెరలో ధ్వని.)

ఏ మాచప్పుడు—(పరికించి) అంతఃపురద్వారము తెరువబడియెనే. ఇంతరాత్రివేళ నీతలుపు తీయబడుటకు గత మేమైయుండును! అదే యెవ్వరో యిట్లరుదెంచుచున్నారు. వారికంటబడుటెందులకు. ఈమాటున డాగి వా రెవ్వరో యరసెదగాక.

(నిష్క్రమించును.)

[ప్రవేశము భువనమోహిని.]

భువ—ఇంతవరకు జాలముచేసినందులకు నామనోహరుఁడగు మేదర నాయకుఁడు కోపించునేమో! ఏమిసేయుదును. ఆ బొమ్మ చెముడుకంపను వదలించుకొనుట కింతజాలమయ్యెను. త్వరిత ముగ మరల తిరిగిరావలయును గాని లేకున్నచో ముప్పువాట్లు గలదని చతుర జెప్పినది. నిక్కమునకు చతుర చతురుపాయ ధురీణయే. కాని నా కిక్కడనుండి ప్రయాణము తటస్థించు ననియే తోఁచుచున్నది. అక్కడికేగినచో మేదరవానిని— నాముద్దులమగనిని మరచి యొక్కత్రుటియైన నుండగలనా? ఈవిషయమై నావలపుకానితో నాలోచించెదగాక.

(నిష్క్రమించును.)

[పునఃప్రవేశము జయపాలుఁడు.]

జయ—ఈలతాతన్వి యెవ్వరైయుండును! ఈమెహల్కులతీరు బరికిం పగా విటునికొరకై పోవుచున్న యభిసారికవోలె గాన్పించుచు న్నది. ఇంతియె గాక యంతఃపురమునుండి వచ్చుటచే నాకే లకో సందియ ముదయించుచున్నది. వెంటాడించి యీమెవృ త్తాంత మాద్యంతమరయుదునా? నాకేల! అంతఃపురద్వార ము తెరచియున్నదిగదా! లోనికేగి మిత్రుఁడు సుఖమైయుం డెనో లేదో చూచివత్తునా? వలదు వలదు. ఈనిశాసమయ మున నంతిపురిప్రవేశించిన లెక్కకుమీరినయాపదలు తట స్థించును. "బొమ్మచెముడు కంపను వదలించుకొనుట కింతజాల మయ్యెను. ప్రయాణము తటస్థించును. అక్కడ నీయాటలెట్లు సాగగలవు." అనువాక్యముల బట్టి యాలోచింపగా నీమె మా జయంతుని—పాపముశమించుగాక. అట్టి తలంపుల కవకాశ మీయగూడదు. అంతఃపురపరిచారికయై యుండుననియే నా

యభిప్రాయము. పరిచారికనైనచో యీనిశాసమయము న దొంగతనముగా దనవలపులమగనికై వెడలునా? బహిరంగముగనే పోవుగాక; ఏమో మానసము కీడునే శంకించుచున్నది. ఈమెను వెంటాడి యాద్యంతముల నరసెద.

(వెంబడించును.)

తురీయరంగము.

మేదరవాని యిల్లు

[ప్రవేశము మేదరి వెంకడు.]

వెం—అర్ధరేతిరిదాటింది. రాచోరిపిల్లింకా రానేదు. మాపిటికి తప్పకుండొస్తానని—బేగొస్తానని—పొద్దెలకబుర్రెట్టిందిగందాయని నిద్దరోకుండా కన్నొడుసుకున్నట్టకూకున్నాను. కాని యీయేల లాబంవున్నట్టు కాపడ్డంలేదు. తలుపేసి దొంగుదాం మంటే తొంగుంటే వత్తుందేమో! వత్తే తలుపేసుంటే పిలకెళ్ళిపోతుందేంటి. చచ్చినట్టే పిలుత్తాది. ఒక్కేల పిల్లని సూడకుంటే పిచ్చెత్తినట్టైపోతుంది. అంచేత కూకున్నాను గాని కాపోతేనా మారాజునాగ తలుపేసి తొంగోనూ! ఇంతకీ నా అదురట్టంవల్లనాకిల్లాంటిరాసపిల్లసిక్కిందిగాని-మరి యీవూల్లో నాలాంటోళ్ళు తొంభై వస్తాండుమందుంటే యీపిల్లకి నామీదేకన్నడ్డమేం. (చుట్టవెలిగించి) ఇద్దోయీసుట్టకాల్చిపారేసీదాకాసూత్తాను. రాకపోతే తొంగుని - పిల్లొచ్చి బొబ్బలెట్టి పిల్చినాపలకను-పతీరోజూ తనొచ్చిందాకా కూకుంటానుగందాయని రేతిరి పొద్దోయినతరోతొస్తూంటే మాచావుగావుంది. ఆ—ఆ-ఆ—అద్గోపిల్ల. గజ్జల గుర్తింలా వత్తోంది. రానీ. ఈయాలకొంచెం భయంసెప్పి సూత్తాను. లేకపోతే యెవ్వా.

రం ముదిరిపోతోంది. (కొంతసేపూరకొని) అబ్బే! పిల్లరావడం గాదు. ఏదో సప్పుడైతే వత్తోందనుకున్నాను. (పొగపీల్చివదలుచు) అబ్బా! నిద్దర కాసి కూకోడం మాకట్టంగుంది.

[ప్రవేశము భువనమోహిని.]

భువన—(స్వగతం) అర్ధరాత్రిము మీరినట్లున్నది. నామనోహరుఁడు నే నరుదెంతునని వర్తమాన మంపినట్లు రాకుండుటచే తలుపులవైచుకొని పరుండెనేమో యేమిచేయుదును. మదపిచ్చిచే కారుకూతలరచుచుండు నాతని వంచించి నిద్దురపుచ్చుట కింత తడవైనది. (పరికించి చూచి) అదే నాకొరకే యాతఁడు నిరీక్షించుచున్నాడు. పోయి యాతని కీభక్ష్యములనొసంగి కోపగింపవలదని పార్థించెదను. (సమీపించి భక్ష్యముల ముందుంచును.)

వెంక—ఇంకొంతసేపుండి రానేకపోనావా! ఇంత బేగొచ్చేవేం? నాపానం యిసికేట్టు కూకుండి కూకుండి తొంగుందామని లేత్తున్నాను. రోజు కిల్లాచేత్తూంటూ యెవ్వారంసాగదు.

భువ—నేడు కొంచె మాలస్యమైనది.

వెం—చమించాలి-చమించ కేం జేత్తాం. నువ్వురాచోరిపిల్లవుగందా, మా మెలాకట్టపడ్డానీకేం. నువ్వొంత రేతిరికొచ్చినా సచ్చినట్లు కూకుండాలిగందా! ఇంత రేతిరిదాకా తెలిగేసుంటే నెల్లాళ్ళకే సవ్వాలి. ఇం కీయెవ్వారం వొదులుకుంటేనే మంచి దెళ్ళిపో.

భువ—నేడు నాభర్త వచ్చినాఁడు. అందువలన కొంచె మాలస్యమైనది.

[ప్రవేశము-జయపాలుఁడు వెనుకకొంచెము మరుగున.]

జయ—ఏమిచిత్రము. ఎక్కడి యంతఃపురము. ఎక్కడిమేదరిపేట. అక్కడనుండునీకన్నియకు, యీమేదరివానికిని సాంగత్య

మా ! దైవమెంతటి ప్రాతికూల్యములనైన ననుకూలపరచి విచిత్రతరంబుగ నాటక మాడించుచుండును గదా !

వెంక—భర్తొచ్చేడు ? ఏభర్త.

భువ—నన్ను పెండ్లియాడిన యాతఁడు.

వెంక—ఎక్కడనుంచి. ఇన్నాళ్ళదాకా రాలేదేం?

భువ—వారిగ్రామము నుండి.

వెంక—నా కామాత్రం తెల్సును. ఏవూరనే అగ్గుత.

భువ—పాటలీపురమునుండి.

జయ—హాజయంతా ! జయంతా ! ఇట్టి కుత్సితురాలికి భర్తవైతి నని యించుకయు నెఱుంగవుగదా ?

భువ—నేను త్వరితముగ పోవలయును. నాభర్త జనుదెంచెనని యెల్ల రానందమున నుండిరి. మంచిమంచిభక్ష్యముల తయారు చేసియుండిరి. వానిని గొనివచ్చితిని.

వెంక—ఇక నువ్విక్కడుండొద్దు. ఇక్కడికింకెప్పుడూ రాకు. మన రాస్యం యెవళ్ళకు తెలిసిన పీక లెగిరిపోతాయి. బేగెళ్ళిపో?

భువ—నిన్ను వదలియుండగలనా ? నిన్నుజూడక నొక్కదినమైన నుం డలేను. అట్టి నన్ను రావలదనిన నిఁకెట్లు ?

వెంక—రావద్దంటే బాగుండదని నాకూ తెల్సును. కాని రేపో మాపో నిన్ను మొగుడు పిల్చికెళ్ళిపోతాడనుకో? అప్పుడేంచేత్తావు ?

భువ—నేను వెళ్ళదలచుకొనలేదు.

వెంక—నీయిట్టవేంటి ? తాడోసి పందివిలాగినట్లు లాక్కుపోతాఁ డు. అప్పుడేంజేత్తావు ?

భువ—అదే నేనును యాలోచించుచున్నాను. ఇంక నాతండ్రియు నల్లునితో నన్ను పంపక మానఁడు.

వెంక—ఎలాగా యెవ్వారంచెడింది. ఇంక నీదారి నీదే. నాదారి నాదే. మరినిపోయిన బుట్టా తట్టా అల్లుకోడం మళ్లా నేర్చుకొంటాను.

జయ—హా! కాంతలెంతకైనను జాలుదురుగదా! ఇంతకును కట్టుకొన్న కాంతను పుట్టింట నింతకాలము దిగవిడిచినందున నింత పుట్టినది.

భువ—ఇదేనా! నీవు నాకు జేయుసహాయము? నీవేదో ఆలోచించి మంచిమార్గము జెప్పగలవని అనుకున్నాను. మనకూటమిభంగము లేకుండుట కేదైన మార్గమున్నదా?

వెంక—నన్నేంచెయ్యమంటారు? ఆవూరేదో యెల్లకుండుంటే కొన్నాళ్ళింకా రాహస్యంగా వుండొచ్చును. అదీ నేదుగదా! ఇంకో రెండురోజులు వచ్చిన గుట్టెక్కడ పొక్కుతుందో ఆలోసించూ?

భువ—ఆవూరువెళ్ళకుండుటకు నాకొక్కమార్గమే తోచుచున్నది.

వెంక—ఏంటది.

భువ—నాథర్తను జంపివైచినచో—

వెంక—అమ్మబాబో! నేం జెయ్యలేను. రక్తంసూస్తే నాకళ్ళు తిరిగిపోతుంది.

జయ—హా దుశ్చారిణీ! భర్తనే వధింపనెంచుచుంటివా! పరమపవిత్రమైన క్షత్రియకులమున జన్మించిననీకిట్టి తుచ్ఛబుద్ధి యెట్లుల వడినది!

భువ—ఈమాత్రము జేయలేవా! నిన్ను లోనికిగొనిపోయెదను.

వెంక—నావల్లగాదు. నింకుపానం తియ్యడమంటే మాటలనుకున్నావేంటి.

జయ—ఆమశ్చారిణికంటె తక్కువజాతివాడైనను వీని కధర్మమందు భీతియున్నది.

భువ—పోనిమ్ము. నీకత్తియొసంగుము. నేనే యాపని జక్కబెట్టెదను.

జయ—ఛీ! ఛీ!! ఛీ!!! నరరూపరాక్షసీ!

వెంక—నాకత్తెందుకు. అక్కడేం లేవ్వా! ఇది నాపీకెమీాద కొస్తుం దేమో. పోనీ చేత్తో నరకడ మెందుకు మందెట్టి సంపీరాదు.

భువ—మందుబెట్టిన నింటిలోనివా రనుమానపడుదురు.

వెంక—నరికేసి తేమాత్రం అనుమానపడరూ. అప్పుడేం చెప్తావు?

భువ—అప్పటికేదో చెప్పి తప్పించుకొందును.

జయ—(తనలో) ఏమిచేయుదును.త్వరితగతిం బోయి మిత్రునిమేల్కొలుపుదునా? ఈమె యాతనికేదో మత్తుమం దొసంగియుండెను. అది సరికాదు. మిత్రుని వేరొకస్థలమునకు దోడ్కొనిపోయి రక్షించినచో లాభముండునేమో? అదే మరల నామె యేదో పలుకుచున్నది.

భువ—కత్తినిమ్ము. మరల క్షణములో నినుగలసికొని నీకత్తి నీకొసంగెదను.

వెంక—నాకేమో భయమేత్తోంది. నన్నిడిసెళ్ళిపోదూ?

భువ—ఛీ! పిరికితనముండగూడదు. ఇమ్ము. నీకేమియుభయములేదు. మరలక్షణములో వచ్చెదను. అర్ధదారిని బోయిన నెంతసేపు.

వెంక—(భయపడుచు) కత్తినొసంగి పిల్లోయ్! నాపీకిమీాదికి రానీకేం. బేగొత్తావుగాదు.

భువ—క్షణములో తిరిగి వచ్చెదను.

(నిష్క్రమించును)

జయ—(స్వగతమున) ఈమెయక్షు క్రోవను పోయెదనను చున్నది. ఎట్లుపోవునో వెంబడించి యామెకార్యమున కష్టపడి మిత్రుని రక్షింపవలయును.

(నిష్క్రమించును.)

వెంక—పిల్లొచ్చిందాకా నచ్చినట్టు కూకుండాలిగందా! ఏంజెయ్యను. ఇంకోసుట్టైనా తాగుతేగాని నిద్రరాకుండా వుంది. (చుట్ట కొరకు తడుముకొని) లేదింట్లో కెళ్లి సుట్ట తెచ్చుకుంటాను.

(నిష్క్రమించును.)

పంచమ రంగము.

అంతఃపురము—జయంతుడు పరుండియుండును.

భువన—[త్వరితగమనమున ప్రవేశించి] ఈతడింకను లేచియుండలేదు...మత్తునకు విరుగుడుమందు వాసనజూపినగాని మేల్కొనజాలడని యెఱింగియు నామనోహరునితో నిక గొంతకాలముండనైతిని. కానిమ్ము. ఇపుడీతనివధించి త్వరితముగా మరల నాతని జేరబోయెదను. (కత్తినిఎత్తి మరలక్రిందకుదింపి) ఇయ్యది పదునుగా నుండకున్న ప్రమాదము గలుగు నేమో? (చూచి) వాడిగలిగియున్నది. ఒక్కవేటున శిరము మొండెమునుండి వేరగును (సమీపించి నరుకబోయి, ఆగి) ఏమిది! ఎంతటిఘోరకృత్యమొనర్ప సిద్ధపడుచుంటిని. వలదు. ఇంతటిదుష్కార్య మాచరింపను. సుఖమైనవదలుకొందును. సుఖమును వదలుకొనుటయేనా? కట్టా! దుర్భరము. సౌఖ్యము లేనిజీవితమెందులకు ? నాసౌఖ్యాంకురవిచ్ఛేదమొనరించుకొనుటన్యాయమా? వలదు. నాసౌఖ్యమున కాటంకముగలుగరాదు. నాసౌఖ్యమున కాటంకము [illegible] న జీవితమే [illegible] యును

గాని దుఃఖించుచుమనియుండజాలను. నిశ్చయము. నాసౌఖ్య మనుభూజమును కూకటివేళ్ళతో గూలద్రోయు నొక్కనివ ధించుటే న్యాయము. ఇంక సంశయింపంబనిలేదు. (కత్తినె త్తును. తెరలోచప్పుడు.) ఏదోచప్పుడగుచున్నది. (మరలనాగి) నిశ్శబ్దముగనే యున్నది. ఊరక భ్రాంతిచే చప్పుడైనట్లుగా వినవచ్చినది. ఇంక విలంబమొనర్చుటచే లాభముండదు. (కత్తి నెత్తి జయంతుని శిరమునఁబకును.)

[ప్రవేశము జయపాలుడు. త్వరితముగ]

జయపాలుఁడు—

గీ. ఓలతాంగిరో సాహస । మూని తుచ్ఛ
సౌఖ్యముల కాసజెంది ని । ష్కారణముగ
ప్రాణనాథు జేచేత జం । పంగవలదు
నిందభరియించి తదుపరి । నిలువలేవు.

భువనమో—(స్వగతమున) ఎవ్వడీతఁడు. నాయంతఃపురమున కెట్లు రాగలిగెను. (ఇంచుక తడవుండి) ఎంతమందమతినైతిని. మరల పోవలసియున్నదిగదా? యని తలుపులబంధింపక నుపేక్షచే యుటచేగదా యింతగల్గినది. కానిమ్ము. ఇదియు కొంతమేలె. నానేర మంతయు నీతనిపై మోపి చిత్రముగా తప్పించుకొందు ను. ఎంతచక్కని యుపాయము స్ఫురించినది.

జయ—(జయంతుఁడు నరుకబడియుండుట జూచి) హా మిత్రమా! జయంతా! ఇంతలోననే నీకు నూరేండ్లును నిండినవా? (భు వనమోహినిని జూచి) కులటా! ఎంతఘోరకార్యమాచరిం చితివి. దయాదాక్షిణ్యములు లేవా? మానాభిమానములు లేవా? సుక్షత్రియకాంతవై జన్మించి నీచకులజుఁడగు మేద

రితో సాంగత్యము సలుపుటకు సిగ్గుబిడెములు లేవా ? కన్న వారికిని చేగొన్నవారికిని యట్టెట్టిదనరాని యపయశ ముప్పతిల జేయుటకంటె వ్యభిచారమున సుఖంబుండదని యెఱుంగవా ? ఇంతవివేకము లేకపోయెనా ? నిండుప్రాణమును బలిగొంటి వే ? నిజరూపపిశాచమా ! ఇంతటిపాపమున కొడిగట్టితివైన సుఖంపదలంచితివా ? నీవుమాత్రమెంతకాల ముట్టిగట్టకొని యూగులాడెదవు ? క్షణభంగురములైన యైహికసౌఖ్యముల కాశించి పాపమార్జించుటయే శ్రేయమని భావించితివా ? ఈ హత్యాపాతకము నిన్నూరకే విడచుననియే భావించితివా ? ఎవ్వరును చూచుచుండలేదని దలంచితివా ? పంచభూతంబులును, సూర్యచంద్రాదులును, సర్వాంతర్యామియగు నాపరాత్పరుండును నీచేయు దుష్కృత్యమునకు సాక్షులుసుమా ? మరువేదన కోరువలేక హింసకావించితివె? రే పాయమలోకమున పెక్కురు భటులు నిను పరిపరివిధములఁ బాధింప నెట్లు సహింపగలవు ? హత్య- హత్య- దారుణహత్య ! అందునను ప్రాణనాధుని- అమాయకుఁడగు జీవితేశ్వరుని- సతికేడుగడయగు పతిని- నిద్రావస్థయందుండ వధించితివె- దుర్మతీ ! కులటా! నీయట్టిదుర్మార్గురాలు తమగర్భమున జన్మించెనని నీ తల్లిదండ్రు లెంతచింతింతురో గమనించితివా ? ఈగుట్టు వెల్లడికాకుండుననియే భావించితివా ? రంకుతనమును దొంగతనమును యెంతయోకాలము దాగవని తెలియనిదానవా ?...

ఛీ! నీముఖమును జూడరాదు. కార్యము మించిపోయినది. నీశయనాగారము తెలసికొనుట కష్టమయ్యెను. లేనిచో నీ యభాగ్యుని రక్షింపగలుగుదునేమో! హామిత్రమా! జయంతా ! నిముషమైన ననువిడువలేనివాడవుగదా ? నను విడచి

దివంబున కరిగితివా ? నినుబాసి నిలువజాలకనేగదా ? వెను వెంట జనుదెంచితిని. అట్టిచో ననువిడచి పోవదగునా ?...

భువ—(స్వగతము) ఈతఁడెవ్వరో నాగుట్టుమట్టులన్నియు నెఱింగియున్నట్టుల దోచుచున్నది. ఈతడిచటనుండి వెడలుటకుమున్నె యీహత్య నీపై నేర మారోపింపవలయును. (ప్రకాశముగా) భటులారా! రండు. రండు. ఈజడదారి యెవ్వడో నాశయనాగారమును ప్రవేశించి నానాథుని హించించుచున్నాడు. త్వర పడుడు.

[ప్రవేశము—భటులు.]

భ—ఎవరు మముబిలచినది ?

జయపా—(స్వగతము) మరియొకపాపమున కొడిగట్టుచున్నది. కాని మ్ము. అన్నిటికిని భగవంతుఁడే గలడు. కాని ఈమెచారిత్రమువలన కాంతలెంతకైన దగినవారనుట స్పష్టమైనది.

భువ—భటులారా ! ఈతఁడే నానాథుని కుత్తుక నుత్తరించెను.

జయపా—భటులారా ! నేనే యీతని వధించిన ముష్కరుడ. బంధింపుడు. (స్వగ) మోహినీ ? నాడు మూలో మాకు కలహమును బెట్టితివి. అంతతో నూరకుండక మాజయంతుని పాత్రకీ జగన్నాటకమునందు పనిలేకుండ జేసితివి. ముందేట్లుచేయ గలవో ?

(జయపాలుని భటులు బంధించి గొనిపోవుదురు. తెరవ్రాలును.)

ఇది ద్వితీయాంకము.



జయంతజయపాలము

తృతీయాంకము.

ప్రథమరంగము.

చెరసాల:- జయపాలుఁడు.

జయపాలు—

సీ. క్షణమైననెడబాయ । జాలనిమైత్రికి
భంగంబుతృటిలోన । ప్రాప్తమయ్యె
విశ్లేషమోర్వక । విపినవీధులలోన
కడగండ్లకోర్చుచు । నడువనయ్యె
ప్రాణపదంబుగ । పరికించుహితుని య
కాలమరణంబు । గాంచనయ్యె
భరియింపగారాని । వాదుభరించుచు
చెఱసాలలోన శి । క్షింపనయ్యె
ఇన్నిదుఃఖంబులెట్లో భ । రించినాడ
గాని యొపరాత్పరవియోగ । భరమకక్క
టకట భరియింపనోప; క । టాక్షముంచి
వేగయాతనిగూర్పుము । వేదువాడ.

ఆహా! దైవవిధి యిట్లున్నదిగదా! ఈకారాగృహంబున జిక్కి యిం కనెట్టి యిడుములబడవలసియున్నదోగదా? ఆభూపాలుఁడు, పుణ్యాత్ముడగుకతఁబున వెంటనే నన్నురిదీయనానతిచ్చెను గాని యదెక్కడి వాఁడో యాతనికుమారుడట పానకములోని పుడకవలె నడ్డమువచ్చి వాకీకడలేనిదుఃఖ మొనగూర్చెను. లేకున్నచో ఈవఱకు నాయ

నుంగు మిత్రునితో గలసి హాయిగవిహరించియుందువే? ఇంకను యెన్ని దినంబు లీ చెఱసాలలోనుండవలయునో? జయంతా! జయంతా!! నీ ముఖారవిందసందర్శన మింక నాకీజన్మంబున గలుగదా? అక్కటా! ప యోముఖ విషకుంభమని యెఱుంగక, గోముఖ వ్యాఘ్రమని యెఱుం గక, దరిజేరి అక్కటా! అకాలమరణంబుఁ బొందితివా? కటా! ఎం తనితలపోయుదును. ఆకులటయభిప్రాయ మెఱింగినంతనే బయలుదేరి యంతఃపురము జేరితినా నామిత్రుని సంరక్షించియుందునే? అట్లొనర్పక మూఢుడనై, ప్రవర్తించితినే. అట్లాలసించినందులకే, యిట్లనుభ వించుచున్నాఁడను.

దుశ్చారిణీ! కులటా! ఎంతకాల మీరహస్యవర్తనము దాగి యుండునని తలంచితివి. ఇపుడెట్లో రాజభటులను మాయబుచ్చి నన్ను చెఱద్రోయించితివి గాని యిందులకు నీకు సంభవించెడిమహాపాతకము నుండి యెట్లు తప్పించుకొనగలవు? ఆహా! ఎట్టికాలమరుదెంచినది! పతియే దైవమని భావించి సేవించుచుండుకాలము గతించినది. ఉప పతికై నాథునివధించుకాల మరుదెంచినది. కటా! ఎంతవిపరీతము గు మార్పుగలిగెను. ఇది కలిప్రభావము గాబోలును. ఇదియే కలి యుగంబునకు ప్రారంభమై యుండునేమోగదా! అదే యెవ్వరో యిట్లరుదెంచుచున్నట్టు లడుగులచప్పుడు వినవచ్చుచున్నది.

[ప్రవేశము:-దాసి.]

జయపా—ఇపుడీమె యిచటికేలవచ్చెనోగదా?

దాసి—అబ్బా! రాణివాసములోని కొలువుకంటె కొంగుజాచి యా చించుకొనుటయే మేలుగదా? లేచినదిమొదలు రాత్రిరెండు జాములవరకేదో యొకపని చెప్పుచునేయుందురు. ఈమధ్య నల్లునిగారి మరణమువలన రెండురోజులు హాయిగా గూర్చుం టిమి. మరల నిదిమొదలు, అందునను యీభువనమోహిని

యొద్ద పరిచర్య జేయుట మహాకష్టము. నే నింటికిబోవుచున్నప్పుడా వార్త నాతనికి జెప్పిపోవుదునమ్మా యని యెంత జెప్పిననువినక, నిప్పుడేపోయిరమ్మన్నది. మైలుదూరముపోవలె. మరల గాల్లీడ్చుకొనుచురావలెను. ఏమిచేయును. పోనీ నౌకరీవదలివేయుదుమనిన జీవయాత్రగడచుటెట్లు?

(నిష్క్రమించును.)

జయపా—ఈదాసీమాటలవలన నీమెయే యనుసంధావకస్త్రీయైయుండునట్లు తోచుచున్నది. ఇప్పుడిది యా నీచునకొకవార్త కొనిపోవుచుండెనని తోచుచున్నది. ఈమెచెప్పిన దూరముగూడ నే నారాత్రినడచినదూరమునకు సరిపోవుచున్నది. ఆలోచింపనీభువనసుందరి నేడు వానిగృహమున కేగుననియే తోచుచున్నది. ఏమిదెలిసిన నేమిప్రయోజనము. మిత్రమా! జయంతా! ప్రాణమిత్రుడనని పెద్దపేరుపెట్టుకొని నిన్ను రక్షింపజాలనైతినిగదా?

[ప్రవేశము:- విజయసేనుడుమాటున.]

విజయ—(స్వగతమున) ఈతడెవ్వడో నిన్నురక్షింపజాలనైతినిగదా! యనుచున్నాడు. కంఠస్వరమునుబట్టిజూడ నాడు నాసోదరిభర్తనువధించిన జడదారికంఠస్వరమువలెనున్నది. ఈమరుగుననేనిలచి యీతనిసంభాషణ మాలించెదగాక.

జయపా—నిన్ను త్వరలోజనుదెంచి కలసికొందును. అప్పటికేని నాపై నీకనుగ్రహమురాగలదు. పరాత్పరా! సమవర్తీ! నీకిదితగదు. నన్నుగూడగొంపోసిమ్మా.

(ఎదుటకు జనుదెంచి.)

విజయ—మరణ మాకాంక్షించుచుంటివేల? నీవెవ్వడవు?

జయ—అయ్యా! నేనొకమందభాగ్యుడను.

విజయ—మరణమేలకోరుచుంటివి?

జయ—నేట రేపట నురిదీయబడవలసియుండుటచే.

విజయ—ఎట్టి నేరమును జేసితివి?

జయ—అయ్యా! మీ రెవ్వరో నూతనులవలె నట్లడుగుచుంటిరే; అంతఃపురము ప్రవేశించి జయంతకుమారుని వధించిన మునకై.

విజయ—సురక్షితమైన యంతఃపురమెట్లు ప్రవేశించితివి?

జయ—ఆప్రశ్నమునకు భూపాలుఁడు చిత్రకేతుఁడే సమాధానమె సంగగలఁడు గాని నేనెట్లొసంగగలను. ఆసభయందీ ప్రశ్న మొక్కయువరాజుతక్క నెవ్వరును యడిగియుండలేదే?

విజయ—ఓయీ! నిక్కముగా నీవాతని వధించితివా?

జయ—అట్లే వారు భావించియుండిరి.

విజయ—వారు పొరబడియుందురు.

జయం—అటులైన తమ యభిప్రాయమేమి?

విజయ—నీవు నిర్దోషివనియే నాయభిప్రాయము?

జయ—అటులైన నీయపరాధమున దోషియెవ్వరు?

విజయ—నీప్రశ్నములు బాగుగనేయున్నవి. నేనడిగినప్రశ్నకు నావలననే సమాధాన మపేక్షించుచుంటవా? పోనిమ్ము. నీచరిత్రమంతయు నిక్కముగా నెఱింగింపుము.

జయ—నిక్కమే వచించువాఁడెవ్వఁడు. ఎన్నడో హరిశ్చంద్రుడొక్క డుండెనేమో గాని యిపుడట్టి సత్యసంధులు గాన్పింపరు.

విజయ—(దుస్తులనుమార్చి) ఓయీ! ఇప్పుడైనను గుర్తింపగలవా? ఇంక నాసందియముల దీర్పుము. నేనింతకుముందే జనుదెంచి నీపలుకుల గొన్నిటిని వినియుంటిని. వానివలన నీవు నిర్దోషివని గ్రహించితిని. యథార్థమెఱింగింపుము. నాడాసభారంగమున

నీమోము దిలకించినంతనే నాకు నీవు నిక్కంపుసన్యాసివి గావని దోచెను. మరియు నిర్దోషివని నిశ్చయించి నాయభిప్రాయమును ఋజువుచేయుటకు గడువడగి యుంటిని.

జయ—అయ్యా ! కడచినదాని కింత వితర్కమేల?

విజయ—ఒక్క నిర్దోషిని దోషియని శిక్షించిన నెంతటిపాపము గల్గునో నీవెఱుంగవా ?

జయపా—అట్లైన మీసోదరియే దోషియని తలంచితిరా ?

విజయ—ఎట్లు నిర్ధారణ చేయుటకును దోపకున్నది. గాన రహస్యముగ వెలిబుచ్చుము.

జయ—ఈ నానోటవచింపజాలను. ఎట్లును జచ్చుచుంటినిగదా? ఈ పాపమునకేల యొడిగట్టనలెను?

విజయు—తగిన నిదర్శనము జూపగలవా ?

జయ—లాభ మేమి?

విజయు—నీకు విడుదలయగును. ద్రోహులు శిక్షింపబడుదురు.

జయ—అట్లైన నేగోరునది నాకుప్రాప్తింపదే?

విజయు—ఎంతపిచ్చివాఁడవైతివి. నీవు కోరుకొనినంతమాత్రమున మరణము సంభవించునా ? జయాతుఁడు తాను నాటిరేయి శయనాగారమున మరణింపనుంటినని యెఱుంగునా ? ఎవరి సుకృత దుష్కృతముల ననుసరించి వారివారి యాయుఃప్రమాణములు నిర్ణయింపబడును. ఆయువు పూర్తియగు నంతవఱ కెవ్వడును మరణింపఁడు. ఆయువు నిండినపిమ్మట జీవింపజాలఁడు. కావున నిందు సత్యము వక్కాణింపుము.

జయ—తప్పదా ?

విజయు—తప్పదు.

జయ—ఆవల విచారింతువుసుమీ ?

విజయు—విచారమున కవకాశము లేదు. దోషులు శిక్షింపబడిరిగదా యని సంతసింతును.

జయ—అటులైన నీవు ప్రచ్ఛన్నవేషమును ధరించి నాతో స్వేచ్ఛగ నీచేయి గదుపవలయును.

విజ—అటులనే! సూర్యాస్తమయమైన పిమ్మట జనుదెంచెదను.

(నిష్క్రమించును.)

జయపా—మరల నిదియొకటి సంప్రాప్తమైనది. ఇయ్యదిగూడ పరమేశ్వరివిలాసమేగదా? అతఁడే యీరాజనందనుని నన్ను రక్షింపబంపియుండెనని తలంతును.

గీ. అంతుదరిలేని దుఃఖాబ్ధి యందుఁజిక్కి
మునిగి తేలుచు ప్రాణముల్ పోవనున్న
నన్నురక్షింప రాజనందనునినేఁడు
పంపియుండెను నాతఁడే భవ్యకృపను.

నామరణమాతని యిచ్ఛావిలాసమునకు విపరీతమగుటచే నన్ను రక్షింపయీతని బంపియుండును. లేనిచో నాఁడే నాకు మరణము సంప్రాప్తించి యుండును. కానిమ్ము, జరుగనున్నదెల్లను జరుగకమానదు. పరాత్పరా! ఎల్లరును నీచేతియందలి కీలుబొమ్మలై నీవాడించిన నట్లాడుదురుగదా?

అనుబంధము.

తెరవ్రాలును.

ద్వితీయరంగము.

చెఱసాల కించుకదూరముననున్న బయలు.

[ప్రవేశము:—విజయసేనుఁడు, జయపాలుఁడు]

జయ—రాకుమారా! నీవు నాయనుజ్ఞగొనక నెట్టి యకార్యమును చేయనని ముందుగ వాగ్దానమొసంగుము. లేనియెడల నేను చెరసాలలోని కేగెదను. తదుపరి పరమేశ్వరసంకల్ప మెట్లున్న దో యట్లు జరుగగలదు.

విజ—మంచిది. నీచెప్పినచొప్పననే వర్తించెదను. కాని, ఇదేమి! నా సోదరి యంతఃపురము చెంతకు గొనివచ్చితివేమి?

జయ—నన్ను నీవడిగిన ప్రశ్నములకు దగిన సమాధాన మీదాపున నుండి పరికించిన తెలియగలవు. అదే ఆమాటునకుబోయి యందుగూరుచున్న యెడల సర్వమును మనకు గాన్పించునుగాని మన మెవ్వరికినిగాన్పింపము.

విజయ—(స్వగతము) ఈతనివిపరీతచర్య కర్థము గాన్పించుట లేదు. ఆ కటికిజీకటిలోనికి నను గొనిపోయి హానిసేయసంకల్పించి యుండడుగదా? అయినను యీతడు- నిరాయుధుడైన యీతఁడు నాపై దిరుగబడిన నే నీతని సులభముగ నోడింపగలను.

జయ—రాకుమారా! ఏమాలోచించుచుంటివి?

విజ—మంచిదటుబోవుదము రమ్ము. నీపలుకులకర్థము స్ఫురింపక యాలోచించుచున్నాడను.

(నిష్క్రమింతురు.)

[ప్రవేశము:—భువనమోహిని.]

భు—అబ్బా! అర్థరాత్రము మీరవచ్చినదిగాబోలును. రెండుదినముల నుండి నావలపుకానిని కలసికొనుటకు వీలుచిక్కదయ్యెను.

నేఁడైనను త్వరితముగా తిరిగిరావలయును. కట్టా! ఆపాపు మగఁడు చచ్చియు నింకను నన్నే బాధించుచున్నాఁడు. (ముందునకునడచి నిష్క్రమించును.)

[ప్రవేశము:—విజయసేనుఁడు, జయపాలుడు.]

విజయ—ఓయీ! ఆమె నాసోదరియగు భువనమోహినికాదా? భర్తృ మరణముచే దుఃఖితయై తన జీవనమునకు స్వస్తి చెప్పుకొనుటకుగాఁబోలు యెచ్చటికోపోవుచున్నది.

గీ. భర్తమృతిజెందెనను దుఃఖభరముతోఁడ
జీవితముఁగోసి యుల్లదె పోవుచుండె
పోయివారించి యొకక్షణంబున నె వత్తు
ననఘ, సెలవిమ్ము నాకు మాఱాడఁబోక.

జయ—(అడ్డగించి) ఓయీ! ఇంతత్వరపడెద వేల? ఆమెను మనము రహస్యముగ వెంబడింతము.

విజ—ఎందులకు?

జయ—మరల మొదటికి వచ్చుచుంటివా? నేను చెప్పినట్లు చేసెదనని మాటయిచ్చి యన్యథా చరింపదలంచుటదగునా? అటులైన పొమ్ము. నేను కారాగారమునకే పోయెదను.

విజ—క్షమింపుడు.

జయ—మన మామెకు గనబడకుండ వెంబడింపవలయును. రమ్ము పోవుదము.

(నిష్క్రమించుదురు.)

[పునఃప్రవేశము:—భువనమోహిని.]

భువ—నేఁడదేలకోగాని యెంతనడచినను మార్గము తరుగకున్నది. మన మేలకో తత్తరబాటుజెందుచున్నది. కారణ మేమైయుండునా? (అడుగులచప్పుడు) (వెనుకకుదిరిగిచూచి) ఎవ్వరో

వచ్చుచున్నట్లున్నది. మాటున డాగెదగాక. (డాగి, ఒకనిము షముండి వెలికరుదెంచి) నాభ్రాంతియే యట్లు దోపించినది గాని యది పదములచప్పుడుకాదు. త్వరితముగ బోవకున్న యాతఁడు కోపించు నేమోగదా?

(నిష్క్రమించును.)

[ప్రవేశము జయపాలుఁడు- విజయసేనుఁడు.]

విజయ—ఓయీ! ఈమె యీయర్ధరాత్రిమున నెచ్చటి కరుగుచుండె నో? ఇంకను ఎంతదూరము మన మీమెను వెంబడింపవ లయును?

జయ—తినబోవుచు రుచులడుగనేల. ఇంకకొన్ని నిమేషము లోపిక పట్టిన నన్నియు నీకే తెలియగలవు.

విజయ—పోనిమ్ము. ఆమెను కలసికొని యెచ్చటి కేగుచుంటివని ప్రశ్నింతును.

జయ—మరల మొదటికి వచ్చుచున్నావు. అట్లొనచో జయంతునివధ యందలి రహస్యము దెలియుటకునూరు మడంత యగాధము న బడిపోవును. అదే యామె మరుపుదిరుగుచున్నది. జాల మొనర్చినచో నామె మనకను గప్పిపోవును. రమ్ము.

(నిష్క్రమించును.)

తెరయెత్తబడును - మేదరియిల్లు.

[చుట్టకాల్చుచు వెంకడు కూర్చుండియుండును.]

వెంకడు—(పొగవదలి) వత్తానని కపురంపిందిగందా యని కన్నోము చుకుని కూకున్నానుగాని, సత్తె పెమాణంగా నిద్దరొస్తూంది. ఊళ్లోవాళ్లంతా జయంతుణ్ణి సన్నాసిగాడెవ్వడో సంపేడని సెప్పుకుంటారు. కాని నామోహిని వత్తేకాని నిజం బయ లడ దు. ఆయేళే తెల్లారకుండా కత్తట్టుకొత్తానని యెళ్లింది.

అదేపోకగా పోనాదేకాని కపురేనాయంపింది కాదు. ఇది నాపీకి మీాదికొత్తుందేమోయని భయమేత్తోంది. సగ్గువద్దంటూంటే పని కానిచ్చేసి బేగోత్తానని తురుౕన పారిపోనాడి...(అడుగులచప్పుడు.) అద్గో! గజ్జలగుర్ౕంలా గత్తేసుకొని నడిసొత్తోంది.

[ప్రవేశము భువనమోహిని]

భువ—(వెంకని సమీాపించి)నాథా!అనుకొన్నపని నిరాటంకంగా జరింగింది. ఇకనేను నీదానను.

[ప్రవేశము. మాటున జయపాలుఁడు-విజయసేనుఁడు.]

విజయ—ఏమిది! నాసోదరి కట్టకడపట పట్టణమంతని విడచి యూరికిచిగురనున్న మేదరివాడ ప్రవేశించి యొకనీచుని యింట ప్రవేశించినదా ?

జయ—అయ్యా! ఓరిమికలిగి యుండవలయును. లేకున్న మనకార్యము రసాభాసమగును. ఇదే యీాప్రదేశమున నున్న వారిసంభాషణమంతయు మనకు వినబడును. వారు మనకు స్పష్టముగ గాన్పింతురు. కాని వారికి మనము గాన్పింపము.

వెంకఁడు—ఏంటీ సంపేసినావా? ఎల్లా సంపేసేవు. ఇన్నాళ్లూరానేదే. బేగిసెప్పు. ఊరోళ్లంతా సన్నాసిగాడెవఁడో సంపేడంటారేటి.

జయ—యువరాజా! సావధానమనస్కుఁడవై యాలింపుము.

భువ—నీవద్దనుండి కత్తి గైకొనిపోయి యొక్కవేౕటుతో యాతని నంతమొందించితిని. కాని యంతలో నెవడో యొకసన్యాసి నేనింకా చంపలేదని తలచి వలదు చంపవలదని వారించుచు లోనికి జనుదెంచెను.

వెంక—ఓయిశాబయ్యో! నాపీకిమీాదికి తెచ్చేవంటే. నేమొదటొద్దన్నేదంటే.

భువ—నేనంత వెఱ్ఱిదాననను కొంటివా? ఒకచిత్రమగు మాయను పన్నితిని.

జయ—యువరాజా! సావధానము.

విజయ—ఓయీ! సర్వమును బోధపడినది.

గీ. సిగ్గుబోనాడి యుపపతి । జేరుకొఱకు
జీవితేశ్వరుజంపి తా । జేసినట్టి
నేరమును మోపె నీపైన । నిక్కువముగ
ననుచు బాగుగ దెలియంగ । నయ్యెసఖుడ.

సఖా! మన్నింపుము. నీపై వృథాయనుమానపడితిని. ఈకులకళంకిని—

గీ. అమల మాచు కళంకమా । వంత లేక
వన్నె గాంచినయట్టి మా । వంశమునకు
దీరగారాని యపకీర్తి । దెచ్చె; వెన్ను
చెఱకునను బుట్టి తీపిని । చెఱచునట్లు.

జయ—మనప్రసంగము నటుంచుము. వారేదో మాటలాడుచున్నారు గమనించుము.

వెంక—మాఱు పన్నేశావా! ఏంటామాయ. ఎంతాలోసించినా తెల్లంలేదు.

భువ—అంత నేను భయమును పోవిడచి, ఓభటులారా! ఈసన్యాసియెవ్వడో నాభర్తను జంపుచున్నాడు. వేగవచ్చి రక్షింపుడని మొఱ్ఱబెట్టితిని. రాజభటు లరుదెంచి యాతని జెఱసాలకు గొనిపోయిరి.

విజయ—మిత్రమా! ఈదుర్మార్గురాలి నూరక విడువ బుద్ధిపుట్టట లేదు. ఇదేపోయి వారిరువురను జంపివచ్చెదను. (పోబోవును.)

జయ—పాపము. జంపిన మహాపాతకము గల్గును.

విజయ—పాపమా! రాక్షస్సు.

గీ. నేరమెఱుగని వారి ని । ష్కారణముగ
శిక్ష జేసినదోషంబు । జెందుగాని
కరకుమనమున తనమనః । కాంతుజంపు
కులట జంపిన యఘము చే । కూరదెపుడు.

భర్తృప్రాణములకుమారియైననారిని వధించుటకాదుగదా? చిత్రవధ యొనరించినను పాపముచేకూరదు.

ఉ. పాపమువచ్చుగాక, నిజ । భావమెఱుంగక లోకమెల్ల నన్
పాపిగనెంచుగాక కల । బంధులు డిట్టిన దిట్టుగాక సం
తాపమునొంది కోపమున । తండ్రివధింపగబంపుగాక యీ
పాపిని భర్తృహంతకిని । పట్టివధింపకమాననియ్యెడన్.

(పోబోవును)

జయ—మిత్రమా ! ఇంచుక శాంతింపుము. నీకును నాకును దెలిసిన యీరహస్య మితరులకెట్లుదెలియును. అయిన త్వరపడిన ప్రయోజనమున్నదా?

విజయ—ఇంక శాంతమువహింపజాలను. (ఈలవేయును నలువురు రాజభటులు ప్రవేశింతురు.)

భువ—ఇదేమి! చిత్రముగానున్నదే. ఎప్పుడును యిట్టినిశీధమున నిచ్చటగస్తితిరుగరే! (నలుమూలలపరికించును. విజయసేన జయపాలురు గాన్పింతురు)

అయ్యో ! ఇకేమున్నది. నారహస్యము బయలైనది. ఇంకేమిదారి. అదే నాసోదరుడును నాటిరాత్రి ననువారించినసన్యాసియు ననువెంబడించి యిచ్చటికరుదెంచినారు.

వెంక—ఏంటీ ! మీాఅన్నయ్యొచ్చేడీ- గుట్టెల్లరైపోయినాదీ- నాపీక మీాదకిదంతా దెచ్చేసేవూ.

విజయ—ఓభటులారా! ఆయింటియందున్న మేదరిని యాస్త్రీని తత్క్షణామె బంధించి కారాగృహముననుంచుఁడు.

రాజభటు—చిత్తము. (లోనికి ప్రవేశించి వెంకని, భువనమోహినిని బంధించి తీసికొనిపోవుదురు)

విజయ—మహాత్మా! తమవలనగదా! యీరహస్యము వెల్లడియైనది.

జయ—ఓయీ! నీవట్లుభావింపవలదు. ఎట్లో యీరహస్యము లోకమునకు దెలియకపోదు. ఇందు నేను నీకొనర్చిన సహాయమేమున్నది. అర్ధరాత్రము. అర్ధరాత్రముమీరవచ్చినది. ఇంకనుజాగొనరించిన సుకుమారుఁడవగు నీవుశ్రమజెందెదవు.

విజ—నాశ్రమకై నీవుచింతించుచుంటివా? నాకు మరణదండనమునకు పాత్రుడైన యొక నిర్దోషిని రక్షింపఁగలిగితినిగదా యను తృప్తి చేకూరినది. అయినను మనమిచ్చటచేయవలసినదేమున్నది. పోవుదమురమ్ము. నేటికినీవుగూడ నాసౌధముననే విశ్రమింతువుగాక.

జయ—వలదు. నాచెరసాలకేపోయెదను. క్షమింపుము. (స్వగతము)

గీ. వరుసగా మాదుచరితా ప్రబంధముఁను
ముగియగానుండె నంకము లమూఁడు; ఇంక
నెట్లు జరుగగలదో విధి యేఁకొనర్ప
నెంచియుండెనో సూతయు నెఱుగరాదు.

(ఇరువురును నిష్క్రమింతురు)

తృతీయరంగము.

చిత్రకేతుని దర్బారు.

(చిత్రకేతుఁడు, మంత్రివిజయసేనుఁడు.
కూర్చుండియుండ తెర లేచును.)

చిత్ర—విజయా ! జయంతికుమారుని వధించిన యాజడదారి కారాగృహఁబున నెట్లుండెనో కనుగొంటివా? నాలుగుదినములవఱకునిక్కువంబరయుటకు గడువడిగితివే! ఏమైన దెలియవచ్చెనా? ఆతడంతఃపురము ప్రవేశించుటకుగలకారణమెద్దియో దెలిపియుండెనా?

విజయ—చిత్తము. సర్వమును కనుగొంటిని. ఈదినమున నాతనినేరమును విమర్శించిన విమర్శింపవచ్చును.

మంత్రి—పునర్విమర్శన మెందులకు. నాడాతడే దోషియని తేటతెల్లముగా తెలియవచ్చెనుగదా?

విజ—మంత్రివర్యా! తమరిందు పొరబడియుందురు.

చిత్ర—అయిన నీయభిప్రాయమేమి?

విజ—సర్వమును తమకే విశదముకాగలవు. తినబోవుచు రుచులడుగనేల?

చిత్ర—ఈనేరమున నాతఁడు నిర్దోషియనియే దలంచుచుంటివా?

విజ—నిస్సందేహముగ.

మంత్రి—అదెట్లు?

విజ—సేవకా! నిన్నరాత్రి చెఱసాలలోనుంచబడిన స్త్రీని పురుషుని జయంతుని జంపెనని కారాగృహమున నుంపబడిన సన్యాసిని సత్వరముగ నిచ్చట ప్రవేశపెట్టవలసినదని కారాగృహాధికారికెఱింగింపుము.

(సేవకుఁడు నిష్క్రమించును.)

చిత్ర—కుమారా! ఎవ్వరో స్త్రీయనుచుంటివే, ఆమెకుగూడ నిందుభాగమున్నదా? ఆపురుషుఁడెవ్వరు.

విజయ—జనకా! వేరుగ జెప్పనేల? కొలదినిముషములలో సర్వమును తమకు తెలియగలదు. అదే రాజభటులు నేరస్థులను దోడ్కొనివచ్చుచున్నారు. వారివలననే సర్వమును దెలియును.

[ప్రవేశము సన్న్యాసివేషమున జయపాలుఁడు- భువనమోహిని- వెంకడు- రాజభటులు.]

(రాజభటులు నేరస్థులను భూపాలునకెదురుగ నిలువబెట్టుదురు.)

చిత్ర—కుమారా! విజయా! ఆమె నీసోదరియగు భువనమోహిని కాదా! ఇక్కడికేలరావలసి వచ్చినది. నేను పొరబడుట లేదుగదా?

విజయ—జనకా! ఈవిషయమున తమరు పొరబడుటలేదు. ఆమెయ భువనమోహినియే యగును. ఇక్కడికామె యెందులకు రావలసివచ్చినదో యామెనే యడుగుటలెస్స.

చిత్ర—(స్వగతమున) ఏమిది కుమారు డిట్లనుచున్నాఁడు! ఏలకో నామనము చేయిపెట్టి కలంచినట్లు తత్తరమందుచుండెను. కానిమ్ము; ఆమెవలననే సర్వమును దెలిసికొందును. (ప్రకాశము) అమ్మా! భువనమోహినీ! ఇట్లు నీవరుదెంచితివేల? కుసుమ కోమల సదృశములగు నీచేతుల కా నిగళము లేలగల్గెను.

భువ—(స్వగతము) ఏమనియుత్తరంబొసంగుదును.(మాఱాడక యూరకుండును.)

విజ — ఈమానమున కర్థము లేదు.

మంత్రి—(స్వగ) ఆలోచింపగ నిది యీమెకృత్యమని తోచుచున్నది.

చిత్ర—కుమారీ! నాపలుకులకేల యుత్తరంబీయవు?

భువ—జననా! చెప్పుటకేమున్నది. మత్కృతపురాకృతపాపమే నన్నిట్టీ సభారంగమున కీడ్చినది.

విజ—జనకా! ఇంక నామెను యెన్నివిధముల నడిగినను సమాధానమువచ్చునని తోపదు. తక్కినవారినిగూడ ప్రశ్నింపుడు.

చిత్ర—(వెంకనితో) ఓరీ! నీవెవ్వడవు? ఎందులకు బంధింపబడితివి. నిక్కమెఱిగింపుము.

వెంక—(స్వగతమున) నాపీకనిూదకొచ్చేసింది. ఆయాల రేతి రొద్దుపోయే ముండా అంటే పోనాదికాదు. కత్తెట్టికెల్లి అణ్ణెచంపేసి ఆకత్తిల్లా నామిూదకూడా యిసిరేసింది. ఏంజెయ్యను.

చిత్ర—ఏమిరా! నీకు వినబడదా? రాజభటులు నిన్నెందుకు చెఱసాలలో నుంచిరి?

వెంక—నేదుబాబూ! నేను చాపలల్లే మేదరోణ్ణండీ. రేతిరేళ నలుగురు బంట్రోతోళ్లు నాయింట్లోకొచ్చేసి బలంతొని కట్టి లాక్కెళ్ళేరండి.

చిత్రి—కుమారా! వీనిమాటలునమ్మదగినవా?

విజయ—అయ్యా! తపోధనులవలెనున్న తమకుకూడ కారాగృహప్రాప్తి యెట్లు గల్గెనో దెల్పుడు?

జయ—యువరాజచంద్రమా! ఏమున్నది. కర్మవశమున జీవులు తమపురాకృతపాపఫలమిపు డనుభవించుచుందురు. అట్లే నేనును తమ సోదరిభర్తయైన జయంతుని వధించియుంటి నను నేరముపై బంధింపబడితిని.

చిత్రి—నీవు నిక్కముగా జయంతునివధించితివా? లేదా?

జయ—ఇందలి నిక్కువ మాపరమేశ్వరునకెఱుక.

చిత్ర—నాడు నేనే వధించి యుంటినని యేలజెప్పియుంటివి?

జయ—ఇపుడుకూడ నట్లే జెప్పుచుంటిని.

విజయ—నీవు సత్యమును వెల్లడింతువా?

జయ—మించినకార్య మెట్లును జక్కబడనేరదు. కాన యిక నానో టితో యుందలిసత్య మెంతమాత్రమును వచింపజాలను. అం దులకు గినిసి తమరెట్టి కఠినశిక్షలకు బాల్పరచినను శిరసా వహింతును.

చిత్ర—అద్భుతముగా నున్నది. కుమారా! ఇదేమివిపరీతము. నామ నంబూరక తత్తరమందుచు పరితపించుచున్నది!

విజయ—జనకా! సావధానులై యుండుడు. ఓరీ! మేదరీ! నీవిందలి సత్యమంతయు దెలిపెదవా? తగినట్లుగ నీచే జెప్పింపవల యునా?

వెంక—ఇదేంటిబాబూ! ఏకర్మవెఱగనోణ్ణి నన్ను సంపేత్తారాబాబూ!

విజయ—ఊరకొనుము. సేవకా! రెండుపట్టుకార్ల నతనికిచ్చి యీ మేదరివానితొడలకు దగిలించి నిజముచెప్పింపుడు?

[(ప్రవేశముయిరువురుభటులు.)

వెంక—బాబో ఛమించాలి, సత్తె పెమాణంగా అంతాసెప్పేత్తాను. రక్షించండి బాబో (స్వగతము) ఇంక నిజముసెప్పకపోతే తప్పదునాగుంది. ఏంజెయ్యను. మావోళ్ళంతా వద్దంటూం టేయీరాచోరపిల్లతో చేవాంకలిపేసేను. ఇంకనాకు సిచ్చ తప్పదు.

విజయ—ఓరీ! మూఢుడా! మాట్లాడవేమి? భటులారా! ఊరక చూచుచుంటిరేమి?

రా-భ—(వెంకని బాధించుటకు యత్నింతురు.)

వెంక—బాబో! రచ్చించండి. చెప్పేత్తాను. నిజంచెప్పేత్తాను. పెభు వోరికంతా తెలిసిపోనాక నే నాబద్ధమాడ్తేమాత్రం నాభ ముంటుందా? అంతా నిజం. ఈయెవ్వారంలో నాకూడా

కొంత భాగంవుంది. నేదునేదు. నాకేమీ నేమగాని నాకత్తికి మాత్రం.

విజయ—ఛీ దౌర్భాగ్యుడా! తిన్నగా జెప్పెదవా? లేదా?

వెంక—పెభువోరుచిత్తగించాలండి. ఈభువనమోయినికి నాకు రెండేళ్ళనుంచి చేహాంవుందండి.

చిత్ర—(స్వగతము) అక్కటా! ఎట్టికర్ణకఠోరములగు వాక్యములు వినవలసి వచ్చినది. నింకుసభయందు ఒకనీచుఁడు తనకును నాకుమారికకును స్నేహముకలదని పలుకుచున్నాడు. ఇంకను యెట్టివిపరీతములగు పల్కుల వినవలసియున్నదోగదా?

విజయ—జరిగినదంతయును త్వరితముగ జెప్పెదవా? లేదా ?

వెంక—మూన్నాళ్ళకిందట నావద్దరకొచ్చి, నామొగుడొచ్చేడని నాతో మోయిని చెప్పిందండి, ఆపళంగా నానిక నువ్విక్కడుండొద్దు బేగెళ్ళిపో, యెళిపోయని బతిమాలేనండి. నామాటయినక కత్తియ్యి ఆణ్ణి సంపేసెవత్తానని సెప్పింది. వద్దు వద్దు అలాచేస్తె నాపీకిమీదికొత్తు దని ఎంతోసెప్పేనండి. నామాటయినక బేగొత్తానని కత్తెట్టికెళ్ళి మరిం కాయేళరానేదండి.

విజయ—మరల నీకత్తి నీయొద్దకెప్పుడు వచ్చినది?

వెంకటి—ఈమోయిక మళ్లా నిన్నరాత్రి నాయింటికొచ్చి తనమొగుణ్ణి సంపేస్తుండగా నన్నాసోడెవ్వడో అడ్డంవచ్చి సంపద్దొన్నాట్ట. ఆపళంగా తప్పంతా ఆడిమీాద దోసేసి వాణ్ణికైదులో పెట్టించినట్టు సెప్పింది. ఆచమయంలోనే నన్నుభటులట్టకొని లాక్కొచ్చినారు.

చిత్రి—(స్వగతము) వినజాల, భరింపజాల.

గీ. తులసివనమున గంజాయి । మొలచినట్లు
వాసిగాంచిన మాదగు । వంశమందు
పుట్టి యద్దాని కళంక । పూరితముగ
జేసివై చెనికెట్టు లీ । చింతదీరు.

అక్కటా! మచ్చునకేని మచ్చలేని యచ్ఛంపుకులంబున కింతింతనరాని కళంక మీామెవలన గల్గినది. ఇంక సాటివారలలో నెట్లు తలయెత్తుకొని దిరుగాడగలను. కుమారీ! చిరుతప్రాయము నుండి యల్లారుముద్దుగ బెంచి పెద్దదానినిగ జేసినచో మాకెన లేని గౌరవంబొనగూర్పగలవని తలంచితినిగాని- యిట్లు తీరని యపఖ్యాతి మాకులంబునకు జేకూర్చెదవని కలనైన దలంపనైతినిగదా ?

గీ. సీతసావిత్రి మొదలైన । పూతచరిత
లెట్టిసత్కీర్తి గాంచిరో । యట్టికీర్తి
గాంచగలవని యెంచితి । గాని యిట్టు
లౌననుచు మదిదలపోయ । నైతినకట!

కన్యాదానమునని యేడుతరములును నచేడుతరములును సుస్థిరస్వర్గ లోక సౌఖ్యముల నొందునని భావించి నీజననకాలమున సమ్మోదము వహించితిని. కాని, నాకు, నావంశమువారికిని, యిప్పటికి గాదెప్పటికినైనదీరని యపశయమొనగూర్పగలవని తలంపనైతిని. నినుబెంచుట త్రాచుపామునకు బాలుపోసి పెంచినట్లు నాకే యనర్థదాయక మయ్యెనుగదా? ఆహా! ఎంతసాహసమూనినది. రక్తముజూచినస్త్రీలు భీతిల్లుదురని పలుకుచుందురే! అట్టియెడ తనచేతులతో తననాధుని జంపినదే! ఎంతసాహాసము ! ఎంతగుండె నిర్భరము! ఇట్టివారలీ ముజ్జగంబున నెచ్చటనైననుందురే.

భువన—(స్వగ) ఈతఁడు జరిగినదంతయు వక్కాణించినాఁడు. ఎట్టి యవస్థ సంభవించినది.

విజయ—భువనమోహినీ! ఈతడు జెప్పినదంతయును నిక్కవమేనా? ఇతరమేమైన నున్న దెలుపవచ్చును.

భువన—సర్వమెఱింగిన నీకడ వేరుగ వచించుటెందులకు. (స్వగ) ఇంతకంటె జెప్పవలసిన దేమున్నది. చెప్పినను ప్రయోజన మేముండును.

చిత్ర—కుమారా! ఈనేరమును బాగుగ విమర్శించి నీయిచ్ఛవచ్చి నట్లు పరిష్కరింపుము. నేనియ్యది వినుచు సహింపలేకుంటిని. (నిష్క్రమించును.)

విజయ—భువనమోహినీ! నీవు భర్తనురోసి యితరునివరించి ప్రవర్తించినందులకు నిన్నంతగ దండింపవలసినది లేదు. ఐనను భర్తను నిష్కారణముగ వధించిననేరమునకు మరణదండనము విధింపవలయునేగాని దయజూపుటకు వీలులేదు. నీవొనర్చిన నేరము గొప్పదగుటచే నీయందుగల వాత్సల్యమును, ప్రేమను మొక ప్రక్కకు దోసివైచి యట్టి క్రూరదండనమును విధించుచున్నాను. ఈ నీచరిత్రమువలన ముందు రాగలుగువారెల్ల పర పురుషసాంగత్యము ప్రాణహానికి మూలమని గుర్తెఱిగి వర్తింతురుగాక.

ఓరీ! మేదరీ! ఇందునీకు గూడ భాగమున్నదని వేరుగ వచింపవలయునా? జయంతుని వధయందు నీవు బాల్గొనకున్నను యామె దుశ్చేష్టకు దోడుసూపి కత్తి నొసంగి వధింపుమని బంపియుండుటచే నీవును యాతనివధకు ప్రోత్సాహకుడవైతివి. కావున యాజన్మపర్యంతము కారాగారశిక్ష ననుభవింపవలయును. భటులారా! వీనిని గొనిపోయి కారాగారమున బంధింపుఁ

డు. భువనమోహినీ! నాకు నీయందుగలయభిమానము పెంపు న నీకు జననినిజూడవలయునను నభిలాషయున్న యెడలబోయి చూచివచ్చుటకు అవకాశ మొసంగుచున్నాడను. భటులారా! ఈమె యభిప్రాయానుసారముగ మాజననిని జూచుటకు గోరుకొనినయెడల నంతఃపురమునకు గొనిపోయి తదుపరి వధ్యస్థానమునకు గొనిపొండు.

(భటులు వెంకని భువనమోహినిని గొనిపోవుదురు.)

విజయ—(జయపాలునితో) మహానుభావా! నివురుగప్పిన నిప్పువలె యఖండతేజమున నొప్పారు తమరీ ప్రచ్ఛన్నవేషమేల ధరింపవలసినదో దెలుపవేడెదను నిష్కారణముగ తమ్ముచెఱసాలలో మూడుదినము లుంచినందులకు మమ్ము క్షమింపుడు.

జయ—అయ్యా! తమకు నాచరిత్రమును వినిపించినందువలన ప్రయోజనము సున్నయైన గాన్పింపదు. పూర్వజన్మ సంచితార్ధకృతమున గారాగారశిక్ష ననుభవించితినిగాని వేరుగాదు.

విజయ—అయ్యా! నీవిట్టుల నీచరిత్రమును మరుగుపరచుచుంటివో తెలియుటలేదు. పోనిమ్ము, నీసాంగత్య మొసంగుచు నాయొసంగు నాతిథ్యమును గొనుచు మాపురంబున గొన్నిదినంబు లుండ ప్రార్థింతును.

జయ—వలదు. వలదు. నేను వారణాసి కరుగుచున్నాడను గాన తమకునాపై యనుగ్రహమున్న జయంతుని యస్థికల నాకొసంగుడు. దానినా భాగీరథియందువైచి కృతార్థుడనయ్యెదను.

విజయ—నీయభిప్రాయానుసారముగనే జరుగవచ్చును. ఈదినమున కైన తమరిచ్చట నుండవలయును. నేటికి సభచాలింతము.

(నిష్క్రమింతురు తెరవాలును.)

ఇది తృతీయాంకము.

జయంతజయపాలము

చతుర్థాంకము.

ప్రథమరంగము.

చెరసాల మందిటిబయలు.

[ప్రవేశము ఇరువురు రాజభటులు, వెంకడు.]

వెంక—బతికున్నంతకాలమూ కైదులో వుండడంమాట తల్చుకుంటే ప్రాణాలిప్పుడే యెగిరిపోతున్నాయి. ఇంతకంటె కసుక్కన కత్తుచ్చుకొని ఒక్కేటేసి సంపేసినా కట్టంగుండదుగదా! చీకటికొట్లో పడి, యెలకలు గబ్బిలాలుసచ్చి కంపుకొట్టుచున్న చీకటిబందికానాలో పడి, బతికున్నంతకాలం కట్టపడవలసిందే. తప్పుతుందా? బుట్టలు, సేటలు, గంపలు అల్లుకోవలసిన యెద వమేదరితొత్తుకొడుకుని జాతిమరిసి సక్కనిసుక్క సిక్కింది గందాయని కులుకుచు అచ్చమైన రాజకులం బుగ్గిలో కలిపే సేనే. ఇంక నాకు యిట్టిదికాపోతే మరెట్టిశిచ్చ కలుగుతుంది. ఓభువనమోయినీ! మోయినో! వద్దే! నాకొంపకు చిచ్చెట్టకే! నాపీక మీాదికొత్తుందే! అని యెన్నోయిధాల సెప్పితే యిన్నా వా? ఏపాపంయెఱుగని నన్ను యిలాచేసేసావా! నీవు మాత్రిం యేంబావుకున్నావు. సచ్చిపోతున్నావు. చూత్తే నా శిచ్చకంటే నీశిచ్చే మంచిదినాగుంది. బతికుంటేమాత్రం చుఖమేవుంది. పెళ్ళామా! పిల్లలా! అయ్యో! పెళ్లామంటే గాపకమెత్తోంది- మాసత్తిగుంట కుర్రోళ్ళతో యెలాగేసు

త్తోందో. ఓలే! తే- నామీా దాశోదులుకో. గుంటాళ్ళిని జాగ్రత్తగాసూచి పెంచుకో. ముష్టానష్టో మెత్తుకోగాని మెద వపోకిళ్ళకుపోయేవా! నాలాగే నువ్వూ దిక్కు-లేకసత్తావు.

రాజభటు—ఓరీ! నీసోదికేమిగాని ముందు త్వరగా నడువుము. నిన్ను బంధికానాలోపెట్టి మాయిండ్లకు పోవలయును.

(అని గెంటుచు నిష్క్రమింతురు.)

[ప్రవేశము భువనమోహిని- రాజభటులు.]

భువనమో—తుదకు నాయవస్థ యిట్లురుదెంచినది. కన్నతల్లినైన గాంచి వత్తమని పోయితినిగాని, అచ్చటికేగగనే ఛీ! యేమొ గముపెట్టకొని యామెను జూతునని ముందున కడుగిడజాల కపోతిని. యౌవ్వనమదమున యుక్తాయుక్తము లాలోచింపక ముందువెనుక లరయక, పాపభీతిలేక- యుపపతికై యాసించి తిని. అంతతోనూరకొనిన లోకముతో పాటియగునేమోగాని మాసంయోగమునకు నాథుడడ్డమువచ్చునేమోయని భావించి యీతని సాంగత్యమే శాశ్వతఫలదాయకంబని చింతించి, పాప భీతిలేక, జంకులేక, నిశ్శంకత నాథునివధించితిని. మత్కృత దుష్కార్యమునకు దగినశిక్ష ననుభవించుచుంటిని. లోకమున నిందకు గురియైతిని. తల్లిదండ్రులకా యపకీర్తిదెచ్చితిని. అంత కంటె నాజననమువలన నాకుగాని, లోకమునకుగాని యుప యోగము జేకూర్పజాలనైతిని. ఎట్టిసుఖమున కాసించి యిట్టి యకార్యమున కొడిగట్టితినో యాసుఖమైన ననుభవింపజాల నైతిని. ఇంకనాచరిత్రమాధారముగాగొని పెక్కురు పెక్కువి ధములుగా గ్రంధములరచించి నానామము, భూమిపైనిలబెట్టు చు-భావిజనులకు చక్కనిప్రబోధము చేయుదురు. ఇంతకంటె నాజన్మమువలన లాభమున్నట్లుగాన్పింపదు. జననీజనకులారా!

పావనులైన తమ గర్భవాసమున నిట్టికులట జన్మింపలేదని యే భావింపుడు. నను మరచిపొండు.

రాజ—భువనమోహినీ ! తడయుటకు వీలులేదు. సత్వరముగా నడువుము. (భువనసుందరితో భటులు నిష్క్రమింతురు.)

తెరవ్రాలును.

ద్వితీయరంగము.

ఒకగ్రామమున కించుకదూరముననున్న బయలు.

[ప్రవేశము సన్యాసివేషమున జయపాలుఁడు.]

జయ—పరమేశ్వరా! జగంబుల కంటియునంటని చందంబున మెలంగుచు జగన్నాటక సూత్రధారుడవై సచరాచరభూతంబులచే నీవిలాసమాత్రంబున నాడించుచుంటివి. మాజీవితచరిత్రనాటకమున కాయాటవెలదిచే నాందీశ్లోకమును పఠింపజేసి, మాకు మైత్రికి భంగముగల్గించితివి. తదుపరి యొకింత శృంగారమును చవిజూపి మాజయంతునిపాత్ర కాతనిభార్యచే స్వస్తి జెప్పించితివి. పిమ్మట నన్ను చెరసాల ద్రోయించితివి. ఉరికంబ మెక్కింపదలచియు, కరుణాలేశమున నన్ను గాపాడి-యీవిధంబున శ్రమజెందుచు పరితపించుచుండుమని నియోగించితివి. ఇంక నెట్లాడింపనున్నాడవోగదా? ఎవ్వని క్షణమైన విడువకుండవలయుననిదలంచి, చూచుటకసహ్యాకరమైన యీ వేషమును ధరించితినో యాతనితోయెడబాటుకల్గెను. ఇంక నాతనిగనుటకుగూడ నోచనైతిని. తల్లిదండ్రులకా తీరనిచింత కూర్చితిని. అక్కటా ! వారునాకొఱకెట్లు విలపించుచున్నారో గదా !

గీ. పంక్తికొకనాడురాకున్న । పరితపించు;
జనకుడెట్లు భావించెనో । జననియెట్టి
వంతజెందుచుచుండెనో । సుంతయైన
మందబుద్ధిచే తలపోయ । మరచినాడ.

పోయి సత్వరముగ వారినిదర్శించి క్షమింపుడని వేడుకొనియెదగాక! వలదు వలదు. అచటికేగిన భూపాలుడు "మాకుమారుడెక్కడ" యని ప్రశ్నింపనాతనికేమని యుత్తరంబొసంగగలను! జన్మభూమికిని నాకును చాలదూరమయ్యెను. జననిజనకులారా! ప్రాణములకంటె ప్రియతముడగు మిత్రునిపోగొట్టుకొని, తమసన్నిధికిరాజాలను. ఇకనన్నుమరచిపొండు. జయంతా! జయంతా!! మనమిరువురమును క్షణమైనవిడువక, భార్యలదీసికొని వచ్చుటకైనపోవక, నింతవఱకుగడపితిమే. అట్టియెడ, నీవునన్నువిడచి యెట్టులాస్వర్గముననుండగల్గితివి? నేనెట్టులుండగలనని భావించితివి? ననుగూడ నీతోగొనిపోయిన అచ్చటనైన సుఖముగకాలముగడపుచుండుముగదా! జయంతా! ఆకులట, నీకు త్రుకనుత్తరించునపుడెంతగా దురపిల్లితివోగదా! నీకుసమీపమున నుండియు నినురక్షింపజాలనైతినిగదా! ఏటికీనిజన్మము. దుశ్చారిణీ! భువనమోహిని! యెట్టికట్టడినైదిట్టతనంబున స్త్రీయకృత్యమొనర్చితివి ...ఆమెను దిట్టుటెందులకు. కట్టుకొన్నభార్యను పుట్టింటనింతకాలము వరకు దిగవిడచినందులకు మాజయంతునే యనవలయును...జయపాలా! నీతప్పునెఱుంగక, నీమాతునితప్పిదముల నెంచుచున్నావా? నీవు మాత్రమేమిచేసితివి? నిభార్యనుమాత్రము పుట్టింటదిగవిడచి యుండలేదా...అగును. ఆమె నన్నెట్లు గౌరవించునో గమనించవలయును. కత్తినే యెత్తునో, విషప్రయోగమే చేయునో. ఇతరులనందులకు ప్రోత్సహించునో కనుగొనవలసినదే, సత్వరముగనేగి యామెశీలమును గూడ పరీక్షింపవలసినదే... నేటి కీసమీపగ్రామమున కేగి, యందు

విశ్రమించి రేపటిదినంబున నేకుండిననగరమునకు ప్రయాణమయ్యెదను. ఆమెయుభువనమోహినితో సమానురాలయ్యెనేని, యామెకు జక్కగబుద్ధిచెప్పి యిప్పటి యీవేషమునే నిక్కముగ ధరించువాడనై వారణాసికరిగెదగాక. ఆమె సాధ్వియగునేని పరిగ్రహింపదగును. అదే ఘూర్యభగవానుఁ డస్తమింపబోవుచున్నాడు. ప్రయాణముసాగించి చీకటిపడకుండ సమీపగ్రామమును చేరుకొనవలెను. లేకున్నచో, యెరుగనిగ్రామమున కెట్లుపోవలయునో, దెలియుటకవకాశముండదు.

నిష్క్రమించును.

తృతీయరంగము.

అంతః పురము.

[ప్రవేశము-చారుమతి.]

చారుమతి—(ఖిన్నయై.)

సీ. చెలిమికత్తెలపోల్కి । జీవేశు జేరక
పరితాపమొందు టే । పాపఫలమొ
ఏసౌఖ్యమెఱుగక । యీలీలగుందుచు
పరితాపమొందు టే । పాపఫలమొ
విభునితోహాయిగా । విహరింపనోచక
పరితాపమొందు టే । పాపఫలమొ
మదనాగ్నిజ్వాలల । మధ్యంబుననుజిక్కి
పరితాపమొందు టే । పాపఫలమొ
లేకయున్నన యొక్కటే । గాకనిట్లు
కలిగియును సౌఖ్యమిసుమంత । గాంచలేక
పరిపరివిధంబులనుగుంద । వలసివచ్చె
పూర్వకృతములు విడనాడి । పోవునొక్కొ.

పరిణయమై మూడుసంవత్సరములైనది. నాటిమొదలు నేటివరకుఁబ్రా
ణేశ్వరునిసందర్శనభాగ్యము లభింపదయ్యెను. ఆవివాహమునాఁడైనను,
చెలులు పరిహసింతురేమోయని యామహాభాగునిముఖారవిందము
ను దిన్నగనైనగనజాలనైతిని. అక్కటా! ఎంతకాలమిట్లే కన్నారిం
టకాలముగడపుదును. ఇంకెన్నటికేని, నాకు నాజీవితేశ్వరునితోఁగూ
డుభాగ్యమలవడునా? లేకున్న నా యీజన్మ మడవినిగాచిన వెన్నెల
చందమున, చవిటిపర్రిలో వర్షించినరీతి, వ్యర్థము గావలసిన దేగదా!
ప్రాణేశ్వరా! తమకేలనాపై కరుణరాదు. తమపాదపద్మసేవలభించు
టెన్నఁడో యని దినమొకవత్సరముగా గడుపుచు, జీవచ్ఛవంబనై పరి
తపించుచుంటినిగదా! ఇంకనైనను తమకుదయరాదా! తమకుతీరిక
లేకున్న నెవ్వరిచేనైన వర్తమానమంపినను నాజనకుఁడు నన్ను తమ
చెంతకుదోడ్కొనివచ్చుటకు సంసిద్ధుఁడైయుండెనే. అట్లులచేయరైరి.
నాధా! నాధా!! నిక్కముగా ననుపరిగ్రహింపుతలంపులేక నే యు
పేక్షచేసియుంటిరా! కర్మా! అట్టులైనజీవితముదుర్భరము. పతికిదూర
గురాలనై, తలిదండ్రులకు భారమై, లోకులనిందలకుబాలై యీభూ
వలయంబున నిలువజాలను...ఏమిచేయుదును. నావిభునకు నాపైనె
ట్లనురాగముగల్గును. యుక్తవయస్కురాలైన పిల్లనుపుట్టింటదిగవిడచుట
భావ్యముకాదని జనకుడెన్నిపర్యాయములో వార్తబంపెను. లేని
పోనిపనిగల్పించుకొనిపోయి తానుగూడవారితో కోడలిని దోడ్కొని
వచ్చుటకై రావలసినదని ప్రార్థించెను. ఇంతకంటెయాతఁడేమిచేయ
గలఁడు. ఎన్నిచేసినను, నానాధునకుగాని, పూజ్యులైన మామగారికి
గాని నాపైదయకలుగదయ్యెను. ఆహోదైవమ యింక నాకీజన్మమున
నామనోవిభుని సందర్శించు భాగ్యము లభించదనియే తోచుచున్నది.
పరమేశ్వరీ! నీభక్తురాలనై యున్న నాపైనీవుగూడ దయరాకున్నయ్యెనా?

నను రక్షించుటభారమూ కాళీ! జగన్మాతా ! అనుగ్రహముంచి నా వాంఛితమీడేర్చుము......(ప్రార్థనాపరవశయై యుండును.)

[ప్రవేశము-నర్మద.]

నర్మద—ఈమెకొఱకు వెతకివెతకి వేసారితిని. ఇదుగో యిక్కడ గూర్చుండి యేదో యాలోచించుకొనుచున్నది.

చారుమతి—నాథా ! నాథా !! మండువేసవియందు నిండుదాహమున నీరదాగమాపేక్షతో నెదురుజూచెడుచాతకి చందమునతమదర్శనమపేక్షించుచుంటిని...అనుగ్రహముంచి దర్శన మొసంగుఁడు.

నర్మద—చెలీ ! చారుమతీ ! సంతతమదేచింతయా ! ఏమి నీభ్రాంతి యంతకంతకధికమగుచున్నది. చాలుచాలు. ఒంటరిగగూర్చుండి నీవుచేయుపని నేటికి దెలిసినది.

చారుమ—నర్మదా ! ఎంతసేపైనదే నీవరుదెంచి?

నర్మ—ఒకముహూర్తకాలమైయుండును. కాని, సకలైశ్వర్యములతో తులదూగుచున్న పుట్టింటనుండినను విచారమా !

చారు—నర్మదా ! ఎంతభ్రాంతిపడుచుంటివి. సతులకీ సౌఖ్యములకంటె వాంఛనీయమింకొకటి లేనేలేదా? పతిపాదసేవలేని, యీ సౌఖ్యములేల, యీభోగములేల. పతితోనారగించినగంజియైనను యమృతోపమానమగును. పతితోనేకశయ్యగలకాంతకు కరకురాలైనను హంసతూలికాపాన్పులగును. వేయేల; పతితో ననుభవించు మహాదారిద్ర్యమే యానందదాయకమగును. పతియే లేకున్న సతికేమున్నను నన్నియు లేనివైయుండు. సంసారసాగరమునుండి తరించునట్లుగ చుక్కానుద్రిప్పుచు యోడ నడపునాయకుఁడే నాథుఁడు. సౌఖ్యవారాసితరంగడోలికలపై

సతీమణినిడి పోయినూపుచతురుఁడే జీవితేశ్వరుఁడు. వేయేల
సతికి పతియే యేడుగడయనుట యెరుంగవే.

సీ. పడతికి ముంగొంగు । బంగారునాథుండు
కోర్కెలొసంగుగోవు । కూర్మిధవుడు
కిసలయోష్ఠికినితం । గెటిజున్నదయితుండు
అదనునకొదవు దర్వ్యంబుహితుఁడు
పూవుబోణికి సుధా । పూరంబుచెలికాడు
తరుగని మేరువు । తలపవిభుడు
ఆకటికొదవిన । యన్నంబుకాంతుఁడు
ఆలవేల్పుసతికి జీ । వేశ్వరుండు
వారిజాక్షికిసకల సౌ । భాగ్యవిభవ
వల్లికకుపట్టుకొమ్మయౌ । వల్లభుండు
పెక్కుపల్కులికేలను । వెలదికరయ
యేడుగడయైనవాడు జీ । వేశ్వరుండు.

నర్మదా ! పతిపాదరాజీవసేవయే సంసారసాగరమును దరించుటకు దగి
ననావ. మోక్షసామ్రాజ్యమునుబొందుటకనువైనమార్గమే ప్రాణేశ్వ
రారాధనను. సతులకుతీర్థములు, వ్రతములుమున్నగువానికంటె నవ
శ్యాచరణీయముపతిసేవ. కాన, నర్మదా ! అట్టిపతికినాపై నెనరులేక
పోయెను. నాకట్టిమహద్భాగ్యము లభింపదయ్యెను. ఇంకేటికీజవ్వన
ము. ఇంకేటికీజన్మము. నాకున్నసకలైశ్వరములు నాకొఱతదీర్పగల
వా ! ఈవనములు, యీసౌధములు, యీచీనాంబరములు నాకెం
దులకు?

నర్మ—చారుమతీ ! నీవుచెప్పినవన్నియు నిక్కములనుటకెట్టిసందియ
మును లేదు. కాని నీయాపదలు శాశ్వతములా ! ఎప్పటికిని
కాలమొక్కరీతిగనేయుండునా ? నేడుబిచ్చగాడుగనున్న వా

డు రేపుధనికుఁడుగావచ్చును. నేడుధనికుఁడైన జనుఁడు రేపుబిచ్చగాడగును. కొన్నిదినములు చీకటిరాత్రిలును, కొన్నివెన్నెలరాత్రిలునులేవా ? అట్లే కష్టసుఖములు వచ్చుచు బోవుచుండును. అందులకై చింతించుచుండుటదగునా?

చారు—నర్మదా! కష్టసుఖములు సమముగానోర్పుమై ననుభవింపవలసినదే. కాని నాయీకష్టముదీరునట్లు దోపదు. అట్టియవకాశమేయున్న నాకాంతునకీవరకే నాపై ననుగ్రహము గల్గియుండును. నేనాతనిపవిత్రినామమే పంచాక్షరీమహామంత్రంబువోలె పఠించుచు దినములెట్లో గడపుచుండ నామహాభాగునకు నేనిచట నుంటిననుమాటయే జ్ఞప్తికి రాకపోయెనే. ఇక నాపై ననుగ్రహము జనించుటెట్లు? నర్మదా! పెక్కుపలుకులేల? ఇక నాకీజన్మమున యాతనిసాంగత్యంబు లభింపదు. ఏమందువా? కొన్నిదినంబులిట్లే గడచి చనిన నామేన ప్రాణములునిలువవు. ఆపిమ్మట యాతనికి నాపై ననురాగము జనించిననేమి? జనింపకున్ననేమి?

నర్మ—అశ్లీలము లాడెదవేమి? మరల నీజనకుఁడు మీాయత్తవారికి వర్తమానముబంపి యున్నాడుగదా!

చారు—ఇదివరకెన్నిపర్యాయములు వర్తమాన మంపియుండలేదు. అతఁడుకూడపోయివచ్చెనే. అపుడేమయ్యెను. అపుడుచేకూరనిమేలు నేడు వార్తబంపిన మాత్రమగునా?

నర్మ—అటుకాదు. ఇపుడు వారిచిత్తవృత్తి యెట్లున్నదో దెలియనగునుగదా?

చారు—కానిమ్ము. ఆవర్తమానముయొక్కఫలితముగూడ నేడోరేపో దెలియగలదుగదా? అపుడునాపలుకులు నిక్కువములేయని భావింతువుగాక.

వర్మ—చారుమతీ! నీవెన్ని జెప్పినను సరియేగాని యిట్టులుండుట యేమియు బాగుగాలేదు. తలదువ్వుకొనక, మాసినకట్టుపుట్టము నైనవిడువక, దేహారోగ్యమైన జూచుకొనకుంటివి.

చారు—నర్మదా! నన్నుగని యానందించువారు లేనపుడు నేనెట్లున్న నేమి? దేహారోగ్యవిషయమైనను శ్రద్ధ దీసికొనవలదా యంటివి. ఎందులకీ శరీరము. ఎందులకిద్దాని సంరక్షణ. ఏశరీరమువలన లోకమునకుగాని లోకము వలన ఆశరీరమునకుగాని యుపయోగము లేకుండునో యాశరీరమున్న నేమి గతించిన నేమి. మరియొకవిషయముగూడ నీవు దెలిసికొనవలయును. ఆరోగ్యవిధుల బరికింపనంతమాత్రమున చనిపోవుదురా! ఆయుష్కాలముదీరిన నారోగ్యవిధు లాశరీరము జీవయుతమైయుండున ట్లొనరింపగలవా? నర్మదా! ఎంతభ్రాంతి పడుచుంటివి. మనశాస్త్రములుకూడ నిట్లు బోధించుచున్నవనుట నీ వాలింపవా?

సీ. పతిచెంత లేకున్న । భాసురాంగికురుల
నించుపుమీరగ సంస్కరింపరాదు
పతిచెంత లేనిచో । సతిచందనాదుల
మేనిపైనలదుట । మేలుకాదు
పతిచెంత లేకున్న । సతిమంచిపువ్వుముల్
కొప్పులోనను పెట్టు । కొనగరాదు
పతిచెంత లేనిచో । సతిభూషణంబుల
సొంపుగా మేన ధరింపరాదు
భర్తతనచెంత లేకున్న । పడతి కెపుడు
సరిగ చీరెలధరియింప । జనదు వక్క

లోకులనుగాని విడెము సేయుంగ రాదు
సరసభాషణములనైన నలుపరాదు.

నర్మదా! బాగుగా బోధకమైనదా?

నర్మ—చారుమతీ! నీవిట్లు కుందుచుంటివిగాని లోకమంతయు నిట్లుండునా? నలుగురితో బాటుగ సంతోషము లేకున్నను నిండు సంతోషము జెందియుండగూడదా?

చారు—లోకమెట్లున్న నేమి? మన విధ్యుక్తముల నడపుటకు లోకమడ్డమవచ్చునా? నర్మదా! పైకొకరీతిగను, ఆత్మయందొక విధముగను చరించుటవలన నెక్కుడు హానిగల్గుచుండును.

నర్మ—నీవు నీపతినకై యింతగ గుందుచుంటివిగదా! అతఁడు నిన్నొకపరియైన దలంపడాయెను. అట్టివానికొరకై నీవు నిత్యమును విచారించుటేల?

చారు—నర్మదా! అతఁడు ననుస్మరించినను విస్మరించినను యాతని పాదపద్మముల పూజింపనెంచుటే నాయవశ్యకర్తవ్యము. అతడెట్టివాఁడైనగానిమ్ము. అతఁడు నాకు పతియేగదా!

నర్మ—చెలీ! చారుమతీ! నీతో వాదము మిక్కిలికష్టము. కాని, నేటి ప్రసంగమువలన సతీధర్మము లెక్కిటిని నేర్చికొంటినని సంతసించుచున్నాను. నేనరుదెంచి చాలతడవైనది. నిను దోడ్కొనిరావలసినదని మాజనని ననుబంపెను.

చారు – ఎందులకో నీకు దెలియునా?

నర్మద—తెలియదు. కాని, ఆమె నీవింకను నిద్దురనుండి మేల్కొనియుండవని తలంచినట్లున్నది.

చారు—అవును. దినదినమునను యీ నాశయ్యాగృహామునందే యేదోవిచారించుచు గూర్చుందును. అందువలన నామెచెంతకు బోవునంతకు వేళమీరుచుండెడిది.

నర్మ—అనగా సూర్యోదయమునకు మున్నే నిదురమేల్కాంతువా?

చారు—నర్మదా! నాకు నిద్దురయెక్కడిది. దురంతచింతాక్రాంతనై రేయెల్ల నాటంకపరచువారు లేకుండ విచారించుచుందును. పతివియోగదుఃఖితనగు నాకు నిద్దరకూడనా?

నర్మ—అక్కటా! ఎట్టికష్టము లొందుచుంటివి? అందువలననే కాబోలు నీశరము నానాటికి కృశించుచున్నది.

చారు—కృశించిన దేహమేదో యీవరకే కృశించినది. ఇంక నశించుటమాత్రమే కొరవడియున్నది.

నర్మ—అక్కలల నిరాశనొందెదవు. నిత్యమునుజూచు మేము నీ యందలిమార్పు గనజాలము గాని, ఒకమాసమునకు పూర్వము నిను జూచినవారుమాత్రము తప్పక నీవు చిక్కినట్లు పోల్పగలరు.

చారు—పోనిమ్ము! ఎట్లో యీామేన జీవముల నొక్కయాసతో భరించియుంటిని. ఆయాశయు నిరాశయైన యుత్తరక్షణముననే జీవము లీకట్టైను విడచిపోవును.

నర్మ—అశ్లీలము లాడకుము. త్వరలో నీవు సుఖింపగలవు. అపుడు నీభర్త నినుజూచి యిదేమి యింతగా కృశించితివని పరిహాసించును లెమ్ము.

చారు—అంతటి మహద్భాగ్యమే లభించినప్పుడేదో ప్రత్యుత్తరమొసంగెదను లెమ్ము.

నర్మ—చెలీ! జనని నీకొరకై యెదురుచూచుచుండును. రమ్ము పోవుదము.

(నిష్క్రమింతురు.)

చతుర్థరంగము.

చారుమతిసౌధము.

[ప్రవేశము:—చారుమతి.]

చారు—అర్ధరాత్రిము మీఱవచ్చినది. ఎల్లరును. నిద్రాదేవియొడిలో జేరి హాయిగ సుఖించుచుండిరి. కాని నాకట్టిసుఖము కలుగద య్యెనుగదా! నిద్రికును నాకును చాలదూరము గలదు. సంతోషపరవశులైన వారలనే నిద్రియావహించునుగాని, నాయట్టి దుఃఖితలను గాంచి దూరమేగుచుండునని యే తోచుచున్నది. కానిమ్ము, నాడాభగవతి జెప్పినగడవు మూఁడుదినంబులలో ముగియనున్నది. ఈమూఁడుదినంబులలో నామనోహరసందర్శనము లభింపకున్న యాత్మహత్య కొడిగట్టి యీనాపాత్రిమునకు స్వస్తిజెప్పెదను. ఎటో ఈమూఁడుదినంబులు ను గడపుటకు యత్నించెదను. కాళికాలయంబున కేగి యాజగన్మాత నారాధించి వచ్చుటకు సమయమైనది. (శయ్యపై నుండిలేచి బల్లపై నున్న పూజాద్రివ్యముల పళ్ళెరమునుగొని తలుపు తెరచుకొని వెలికరుదెంచును.)

తెరవ్రాలును.

చారు—ఈ నిశీధమున కాళికాలయమున కరుగుట తప్పిదమేయని కొందఱెంచిన నెంతురుగాక. నిర్జనమై నిర్మలమై యున్న సమయముననే పూజజేసిన జగన్మాత మెచ్చునని నాయభిప్రాయము. (నడచుచు) అయినను యేమున్మర్కులైన నెదుటకరుదెంచి యడ్డగించునేమోయని యొకొక్కకసమయమున భీతిజనించుచుండునుగాని, సత్కార్యాచరణమునకై నిశ్చలబుద్ధితో బోవుచున్న నాకట్టి యాటంక మెప్పుడును గలుగలేదు.

(నిష్క్రమించును.)

తెర లేచును.

కాళికాలయము.

[ప్రవేశము- చారుమతి]

చారుమతి—(పూజయొనరించి.)

దండకము.

శ్రీమన్మహాదేవి దాక్షాయణీ
సంహారిణీ! పాపసందోహ సంహారిణీ! వారిజాతాసనుండాదిగాగల్గు గీర్వాణసంఘంబు లెల్లన్ భవత్పాదపంకేరుహధ్యాన పారీణులై సర్వసౌఖ్యంబులన్ బొంది యున్నారు. నీభవ్యకారుణ్యమున్ బొందుచో మోక్షసామ్రాజ్యమింపొందజేకూరదే. మూఢురాలన్ కృపాదృష్టివీక్షించి రక్షింపుమా తల్లి! నీవే శరణ్యంబు నీపాదపద్మంబులే ప్రాపుగానెంచి పూజించుచున్నట్టి దానన్ దయన్ జూడుమోయమ్మ! సంసారసౌఖ్యంబు సుంతేని యున్ లేక పారంబులేనట్టి దుఃఖాబ్ధిలో మున్గి నిత్యంబు సంతాపమున్ బొందుచుంటిన్ మనోనాథు సాంగత్యలాభంబు జేకూర్చి నన్ బ్రోవుమా దీనురాలన్ జగత్కల్పవల్లీ నమస్తే నమస్తే నమః.

తల్లీ! ఈదీనురాలియెడ నీకిప్పటికేని దయరాకపోయెనా? నాజన్మము డవిని గాచినవెన్నెల చందమున నిష్ప్రయోజనము కావలసినదేనా? నాయాశాంకురము లన్నియు నడుగంటవలసినవేనా? ...నీదాసానుదాసురాలనై నిర్మలమైన భక్తిని సేవించుచుండుటలేదా! నీభక్తురాలియెడ నీకింతయనాదరణమేలగల్గెను. పోనిమ్ము. నాయభీష్ట మీడేర్పకున్న మానె. నాజీవితములనైనగొని సంతసించి పరలోకముననైన నానాథునితో సౌఖ్యమునొందుగు మంతియే చాలును. ఇంక మూడుదినములుమాత్ర

మే యీయాతనువున జీవములుండును. అటుపిమ్మట యెట్లు జరుగునో పరమేశ్వరివైన నీవె యెఱుంగగలవు. తల్లీ! కడపటి కోరికను దెలుపుచుంటిని. నేటినుండి మూడుదినములలోపున నాజీవితేశ్వరు సందర్శన భాగ్యమొసంగు మదియేచాలును. ఏనాడు నాయభీష్టము నెరవేర్చిన నాదినంబుననే నా కంఠరక్తముతో భవచ్చరణ కమలముల కభిషేక మాచరింతును. ఇందులకు దప్పిన తల్లిదండ్రులకు దప్పినదాననగుదును. జగన్మాతా! ఇక నాకు పోయివచ్చుట కనుజ్ఞయిమ్ము.

(నిష్క్రమింప తెరవ్రాలును.)

ఇది చతుర్థాంకము.



జయంతజయపాలము

పంచమాంకము.

ప్రథమరంగము.

చారుమతి సౌధము.

[చక్కగ నలంకరింపబడిన శయనాగారమున జయపాలుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

జయ—నేటితో నీజయపాలుని విషమసమస్య పరిష్కరింపబడును గాబోలును. పరికింపగా, సతులను బుట్టినింట నింతకాలము వరకు దిగవిడుచుట నిక్కముగా బుద్ధిలోపమని యిప్పుడు తోఁచుచున్నది. ఎట్టివాఁడైన భార్యను పుట్టినింట బెద్దకాలముంచ రాదు.

గీ. వసుధ బాలించువాఁడైన । బడుగుబాప
డైన నీచసేవకుఁడైన । నాత్మలోన
తనదుసతి సాధ్వియగుటకు । దలుచునేని
పెద్దకాలంబు పుట్టింట । విడువరాదు.

బడలియుండుటచే గాబోలును నిద్దురవచ్చుచున్నది. కాని యీదినమున నిద్ర నైనను జయింపవలయును. లేకున్న మాజయంతునకు బట్టిన గతియే సంభవించునేమో! ఏమో యింకను చెలి రాకున్నయది. (ముందునకు జూచి) అదే ఆలతాంగి జనుదెంచుచున్నది.

గీ. ఆశముందడుగేయ ల । జ్జాతిరేక
భరము వెన్కకడుగిడు న(ప్పడతిమిన్న

చెలిమికత్తెలమాటున । సిగ్గుపడుచు
మందయానయై వచ్చె న।మందలీల.

[ప్రవేశము నర్మద, చారుమతి, సుశీల.]

సుశీల—అమ్మా! చారుమతీ! ఎవ్వనికొరకు నీయింబవళ్ళు నిద్రాహారంబుల మాని పరితపించుచుంటివో యామహాభాగుడే నిన్ననుగ్రహింప నిట్లరుదెంచియుండెను. ఇంకను సిగ్గుపడెద వెందులకు ?

నర్మ—(అపవారించి) చారుమతీ ! నాపలుకులు నిక్కువములయ్యెనుగదా ! నీవిభుఁడు నిన్నింతగా కృశించినందులకుగల కారణమడిగిన నేమందువో చెప్పుము?

చారు—(సిగ్గున నూరకుండును.)

నర్మ—సుశీలా ! ఈమెతో నింక మనకేల. వైష్ణవునితో స్నేహమువంటయింటివరకే. పోవుదము రమ్మా.

(నిష్క్రమింతురు.)

జయ—(తనలో) త్వరితముగ నీమె కవకాశమొసంగి తదుపరి యీమె యేమిచేయునో కనుగొనవలయునుగదా !

చారు—(తనలో) ముందుగ నేను మాటలాడినచో యామహాభాగునకు నాపై ననుగ్రహము జనించునేమో! (సమీపించి పాదములపై వ్రాలి) నాథా ! (మాటలాడ నేరకుండును.)

జయ—(తనలో) ఇట్టిది యనురాగలక్షణమా ? నను మాయజేయుటకు బన్నిన మార్గమైయుండునా ? ఏమైననేమి; ఇప్పుడీమెను యెట్లో సంతసింపజేసి నిష్కురవచ్చుచున్నట్లు నటించి తదుపరి జరుగగల చిత్రమును విలోకించెదగాక. (ప్రకాశముగా) ప్రియా! ఇదేమి. విచారించుచుంటివా! లెమ్మా. (లేవదీయును.) ఆదినములు గతించినవి. ఇంక సకలసంతోషముల గల్గి సదా వర్తింతము. (కన్నీరు దుడుచుచు) నీయెడ నీవరకు

నపరాధ మొనరించియుంటిని. అందులకై క్షమాపణగోర వలసినవాడను నేను. ఇక్లేల వేలవయ్యెదవు.

చారు—నాథా! నాథా!! తమ్ము క్షమింపగలదాననా! నాపూర్వ జన్మసుకృతమిట్లుండుటవలననే తమకు ననుగ్రహము రాదయ్యెను. ఇప్పటికైన నాపరమేశ్వరు డనుగ్రహించి తమ పాదపద్మసందర్శనము నాకనుగ్రహించియుండెను. ఇందులకే నేనధికముగా సంతసించుచుంటిని. ఇట్టి మహద్భాగ్య మెన్నటికేని లభించునాయని, యిట్టిసుదిన మెప్పటికేని నాజన్మమధ్యమున గల్గునాయని నిరంతరము చింతించుచుంటిని. ఆదినము సంప్రాప్తమయ్యెను. నామనోవ్యథ యడంగినది. నా దుఃఖ ముపశమించినది. అన్నివిధముల నాజన్మతరించినది. కాని తాము క్షమాపణగోరనుంటినని పలికితిరి. అట్లనుట భావ్యమా! తమ పాదదాసినిగదా!

జయ—(స్వగ) అతివినయంధూర్త లక్షణమందు రిట్టిదేకావలయును. ఇందు సత్యమెంతయున్నదో. (ప్రకాశ) ప్రియా! గతమును విస్మరింపుము. ఇంక నిన్నిచట విడువను. నిను నావెంట గొని పోయెదను.

చారు—అవశ్యమట్లే దోడ్కొనిపొండు. తమ పాదదాసి కంతకంటె వాంఛనీయముండునా?

జయ—(స్వగ) పలుకుల నెట్టిమాలిన్యమును గాన్పింపదు. హృదయగత మెఱుంగ నెంతటివారికిని యసాధ్యము. అందునను స్త్రీల హృదయము లగాధములు. స్త్రీహృదయము దెలిసికొనినవాడ సర్వవిద్యావిశారదుఁడనుటకు జాలినవాఁడు. (ప్రకాశముగ) ప్రియా! (చేయిపట్టుకొని) నిను విడచి నేనుమాత్ర మచట సుఖముగనుంటిననుకొంటివా! అవకాశము లభించినపుడెల్ల

నేటరేపట బయలుదేరి యిచ్చటికి బయలుదేరదలంచుచు మరల నేదో కార్యవ్యాసంగమునబడి యది మరచుచుందును. ఇట్లే మెల్లన మూడువత్సరములు గతించెను.

చారు—నాథా! ఇచ్చోటనే ననుగూర్చి నిలువఁబడియుండిరి. ఈవర కు తాము ప్రయాణమునచే యధికముగా బడలియుందురు.

జయ—అగును. ర మ్మాయాసనముపై గూర్చుందము. (ఆసీను లగుదురు.)

చారు—(చెంతనున్న పళ్లెరమునగల తాంబూలమును నాధున కందించును.)

జయ—(స్వగతమున) వలదు. ఈవిడెముగాని యాభక్ష్యములుగాని రుచిచూడవలదు. జయపాలా! చెడెదవుసుమా! (ప్రకాశ.) తరుణీమణీ! మిక్కిలిగా బడలియుండుటచే నిద్దురమైకము గలుగుచున్నది. ఇంక నీతాంబూల మెందులకు.

చారు—(వీవనగై కొని విసరుచుండును.) పోనిండు. ఈఫలహారముల నైన చవిజూడుడు.

జయ—ప్రియా! నీవు వట్టిబేలవుసుమీ. ఇంకను భోజనమాచరించి రెండుఘడియలైనకాలేదు. తిరుగ ఫలహారమా? నీయట్టి కాంతామణి లభింప నిక నీఫలాహారము లెందులకు.

చారు—(సిగ్గుపడి యించుక యూరకుండి) నాథా! తమదాసివలన నెట్టి సపర్యయు గైకొనరా! నేటికి దమసేవ లభించినదని సంతసించుచుంటినే.

చల్లనిపిల్లతెమ్మెరల । చామరముగ్గాని వీతునొక్కొ మీ
యుల్లముపల్లవింప పద । యుగ్మము నాతొడపైననిల్పి నే
మెల్లన బట్టగావలెనొ । మేని శ్రమంబెడబాయునట్లుగా
వల్లకిగొంచు హాయిగను । పాడెదుదాననొ యానతీయరే!

జయపాలు—(స్వగ) ఈవిధంబుగ గొంతతడవు వేగించినయెడల త్వ రలో మేల్కొనజాలని నిద్దుర బట్టునని యీామె యభిప్రాయ మైయుండునేమో. (ప్రకాశముగా) ప్రాణప్రియా! నీమాట లునాకు వింతగనున్నవి. నీవెట్లు దాసివికాగలవు. నాశరీరము న యర్థమును నీకుధారవోసి యుండలేదా! భార్యను దాసిగా దలంచుట కేవల బుద్ధిలోపము.

సీ. సంసారమను మహా । సాగరంబును దాటు
తరణియే తగినట్టి । తరుణిగాదె
సంతోషమను మహా । సాగరంబున దేల్చు
సాధనంబే నిజ । సతియెగాదె
దుఃఖసంతతుల పో । ద్రోలంగజాలిన
తరుణియే వనితా ర । త్నంబుగాదె
తనకష్టములను ల । తాబాధముల దెల్పు
మత్తేభనేతగు । మగువకాదె
భార్య యనినంత సామాన్య । పడతియగునె
భర్తదేహమునం దర్ధ । భాగమగును
కాని యన్యథాతలపోయు । గడుగువాడు
నీతి బాహ్యుండగునను ట । నిక్కువంబు.

ప్రియా! నీవట్లు దలంచుట దగదు... ఆవిషయమటుంచుము. అర్ధరా త్రము మీారియుండవచ్చును. నిద్రాదేవత నన్నావహించుచున్నది.

చారు—తమరు పరుండుడు. నేనీ వలకిపై హాయిగ బాడుచుండెదను.

జయ—నీవుకూడ బరుండరాదా! పోనిమ్ము. నీయానందమున కేనేల యాటంకము జెప్పవలయు. నీగానమాధుర్యమును గూడ చవి జూపుము. ఇంతలో నిద్దురబట్టిన నన్ను మేల్కొలపకుము. (ప రుండును మరలలేచి) ప్రియా! నీతో జెప్పుమరచితిని. ఆమూాల

నున్న నామాటను జాగ్రత్తపరపుము. అందొక యమూల్య పదార్థమున్నది. కాని యందేమిగలదోయని పరిశీలింపదలంప కుము. రేపటి యుదయముననే నీకద్దానిని జూపగలను.

చారు—మహాప్రసాదము.

(జయపాలుఁడు పరుండును. చారుమతి పాడుచుండును.)

చారు—(పాటనిలిపి) నాథుడు గాఢమైన నిద్దురలో నున్నాఁడు... జగన్మాతా! నాయభీష్ట మీడేరినది. నామ్రొక్కు చెల్లించు కొనుట కిదేవచ్చుచుంటిని. (జయపాలుఁడు శయనించిన శయ్యాతలము సమీపించిచూచి) బాగుగా నిద్దురబట్టినది. (విచారమున మెల్లన) నాథా సెలవు. (పాదములు కండ్లనద్దుకొనును.) బల్లపైనున్న పూవులపళ్లెరమును చేతబట్టుకొని,

(నిష్క్రమించుఁను.)

జయ—(లేచి శయ్యపైగూర్చుండి.) వెడలినది. ఎక్కడికో యూహింపరాకున్నది. ఆమె తుదిపల్కుల యర్థము స్ఫురించుటలేదు. వెడలునపుడు పాదములంటినట్లయ్యెను. గతమేమిగానుండ నోపునో. ఎందులకైనను యీమెను వెంబడించుటయే శ్రేయస్కరమని తోచుచున్నది.

(నిష్క్రమించును.)

తెరయెత్తబడును.

కాళికాలయము.

[ప్రవేశము- చారుమతి.]

చారు—(పూజాదికముల గావించుచుండును.)

[ప్రవేశము జయపాలుఁడు.]

జయ—(స్వగ చారుమతిని పరికింపక) ఈ ఆలయములో ప్రవేశించినది. ఇచటికెట్టి యభిప్రాయముతో నరుదెంచి యుండెనో...

అదే! ఆమె కాళికను పూజించుచున్నది. ఊరక దురభిప్రాయ
పడితిని. అయినను పరికించెదగాక.

చారు—(పూజచాలించి ధ్యానముచేసి.)

గీ. అంబ శాంభవి నీకటా । క్షంబు వలన
జీవితేశ్వరుపాద రా । జీవసేవ
నాకు ప్రాప్తించె; దయతోడ । నాయొసంగు
యర్పణముగొని సంతోష । మందుమమ్మా?

(మెడలో గుప్తపరచిన చైజారునుదీసి) జైజగన్మాతా! (కుత్తుకలో
పొడచుకొనును. కొలదిరక్తము శక్తిపాదములపై పడును. పరమేశ్వరి
ప్రత్యక్షమై కత్తిని లాగివైచి.)

కాళి—చారుమతీ! సాహసింపకుము! నీభక్తికే నెంతయు సంతసించి
తిని. నీనాథునిగూడి చిరసౌఖ్యంబు లనుభవింపుము. నీపతి
భక్తికి నేనెంతయు సంతసించుచున్నాను. కావున నీకొక్క
వర మొసంగుచుంటిని. నీచేయి సోకిన మృతిజెందినవారు క్రమ్మ
రజీవింతురు. పొమ్ము. నీనాథుఁడు నీకై నిరీక్షించుచుండును.
(అంతర్ధానమగును.)

చారు—(కాళికకు మరల నమస్కరించి.)

(నిష్క్రమించును.

జయ—ఏమినాభాగ్యము. ఇట్టిసతీమణిని భార్యగా నొసంగినందలకు
నిక్కముగా నేను పరమేశ్వరుని యధికముగ గొనియాడవ
లెను. ఇపుడామెకంటె ముందుగనేగి యెప్పటియట్ల శయనిం
తును.

(నిష్క్రమించును.

తెరయెత్తగ- చారుమతి శయనాగారము.

[ప్రవేశము- జయపాలుఁడు.]

జయ—ఆమెకంటెముందుగనే జనుదెంచితిని. ఇంతలో నామెయు రాగలదు. (పరుండును.)

[ప్రవేశము చారుమతి.]

చారు—నాథుడింకను శయ్యపైనుండి లేచియుండలేదు. (పల్లేరమును బల్లపైనుంచి.) నిక్కముగా నాపరమేశ్వరి తనయనూనకటాక్షము నాపై నిల్పినది. ఆమె వాత్సల్యత వేనోళ్ల బొగడుటకేని తరంబగునా?......ఏలకోగాని నేడు నిద్దరయేరాకున్నది...అదే నా విభుడుదెచ్చిన ముల్లె. దానిని జాగ్రతపరుపవలసినదని చెప్పెను. ఎందులకైన మంచిది. ఈబల్లపైనుంచెదగాక. (అట్లుచేసి) భారముగ నుండునని తలంచితిని...కాని యందేమున్నదోగాని మిక్కిలి తేలికగానున్నది. ఒకపరి విప్పి పరికింతునా? వలదు. పట్టిచూచినచో దెలియకుండునా! నాథుఁడు విప్పవలదని జెప్పెను. కాని యందేమున్నదో యూహింపప్రయత్నింప వలదనలేదుగదా (పట్టిచూచి) అగమ్యము. ఏమియు దెలియుటలేదు. రేపటిదినమున వారే యందేమిగలదో జెప్పెదరుగదా! పోయి వారిపదములచెంతనే పరుందును. ఇంతరాత్రియైనను నిద్దుర రాదయ్యెను. అభ్యాసములేకుండుట వలనగదా! నేడుగూడ నిదుర కఱవయ్యెను. (కంన్లుమూసికొని నిద్రించును.)

జయం—(బల్లపై నిదురనుండి మేల్కొని నట్లులేచి.) ఎంతగాఢమగు నిద్దుర బట్టినది; ఏలకో నాబహిఃప్రాణమగు భువనమోహినియును మేల్కొలుపదయ్యెను. అదే భువనమోహిని. ఆమెయు నిదురనుండి మేల్కొనలేదు. పోయి మేల్కొన జేసెదను.

[illegible]

నీ వెవ్వడవు ? నా శయనాగార మెట్లు ప్రవేశింపఁగలిగితివి. భువ
నమోహిని నీమిం తాపముల చెంత పడుండియున్నదే! అంతః
పురద్రోహియగు నీతని ఖండించెదఁగాక. ముందుగ నీ
డెవ్వరో పరికించెదను. (ఇంచుక సమీపించి) జయపాలుఁ
డా! ఛీ! ద్రోహీ! ఛండాలా! పయోముఖవిషకుంభమా!
నాడా వారకాంతతో నేమగూడదలంచిన వారకాంతతో గుస
గుసలాడి పంపిస్తిచి వాతో నన్నిదెయో శ్రీరంగనీతు లాడి
తివే. ఇప్పుడానీతు లెందేగినవి ? స్నేహితుని భార్యయే నీకు
గావలసివచ్చెనా! దుర్మతీ! కనిగ్రహమువలె విడువక వెం
టాడించితివా ? తగినఫలమనుభవింపుము. (కత్తితో శిరము
ను ఖండించును.) ఈదుర్మార్గునకు దగినశిక్షయైనది. ఈ
భువనమోహినిని మేల్కొలిపి యీతఁడెట్లరుదెంచెనో యర
సెదఁగాక- (పరికించి చూచి) ఇదేమి మాయగానున్నది. ఈ
మె నాప్రియురాలు కాదు... ఈ శయనాగారమో! ఇది
యు క్రొత్తగనే గాన్పించుచున్నది. ఇదేమో! విభ్రాం
తిగలుగుచున్నది.

చారు—(మేల్కొనును) ఇదేమి యేదో యలుకుఁడగుచున్నది.
పన్నైయుండును. ఎదుటనున్న జయంతుని జూచి (స్వగ)
ఈతఁడెవ్వరు. నాయంతఃపురములోని కెట్లు రాగలిగెను!

జయం—(స్వగ) ఈమె మేల్కాంచినది. ఈమె కెట్లుసమాధాన ము
సంగవలయునో ?

చారు—(స్వగ) ఈసమయమున నా నాథుని మేల్కొలిపెదగాక-
(శయ్యపై పరుండబడిన జయపాలుని గాంచి) నాథా! నాథా!
ఇదేమి యిట్లుంటిరి. ఈదుర్మార్గుడు మిమ్ము శిక్షించి యుండె

నా ? ఇంకనాకెయ్యదివెరవు ? (అని యాతనిపై బడి రోదన మొనరించును)

జయపాలుఁడు పునర్జీవితుఁడగును.

జయ—(జయంతునిజూచి) ప్రేతరూపమున నన్నింక యలయింప వచ్చితివా ! ప్రియా ! ఈతఁడు లోనికెట్లురాగలిగెను ? నీవు విచారించుచుంటివేమి ?

జయం—(స్వగ) మహాశ్చర్యముగానున్నది- నాచేఖండింపబడిన యీ తఁడెట్లుజీవించెను ? నన్నుజూచి ప్రేతరూపమున జనుదెంచి తివా ? యనుచుండెను. ఈతనికెట్లుప్రత్యుత్తర మొసఁగు దును. (ప్రకాశముగ) నాచే నిపుడు వధింపబడిన నీవుకూడ నట్లే ప్రేతవైతివనియే దోచుచున్నది.

జయ—నేనువధింపబడియుండలేదు. కాని నాకండ్లయెదుట నీవు నీ భార్య కత్తికెరయైతివి. మరల నెట్లుజీవింపబడితివి ?

జయం—ఏమో నేను వధింపబడినాడనో లేదో కాని నీవుమాత్రము నాకత్తికిపుడే గుఱియైతివి.

జయ—ప్రియా ! ఇదేమి- ఈతఁడు నన్నువధించియుండెనా ?

చారు—నాథా ! ఆతఁడు తమ్మువధించినసంగతి నిక్కువమే. కాని యీతఁడెట్లీసాధమున కరుదెంచెనో దెలియదు. తమ్ముగాంచి దుఃఖితనై తమపై బడి రోదనమొనరించితిని. అంత తమరు మేల్కాంచిరి.

జయపా—(స్వగ) ఈమె నాగొనివచ్చిన యస్థికల నంటియుండెను గాబోలును. పరమేశ్వరియొసంగిన వరప్రభావఁబున నీతఁడా యస్థికలనుండి పునరుద్భవించెనని దోచుచున్నది. (చారుమతి నే ప్రశ్నించిచూచెదగాక) తరుణీమణీ ! ఏదీ నేనుగొనివచ్చిన మూట నిటుతెమ్ము ?

రు—(బల్లచెంతకరిగి జూచి మూటలేకుండుటచే) నాథా! అట నున్న ముల్లెను గొనివచ్చి యీబల్లపైనుంచితిని గాని యిపు డదిగాన్పింపదు.

జయ—మిత్రమా! జయంతా! ఇన్నిదినములకుగదా! నినుజూడ గల్గితిని... నేడెంత సుదినము. ప్రియా! నేటికి నీమూలమున నాయనుంగుమిత్రుని క్రిమ్మరగాంచు భాగ్య మలవడినది.

జయం—జయపాలా! ఇదేమి యిట్లనుచుంటివి? నేను నాభార్యచే నెట్లు నరుకబడితిని? క్రిమ్మర యిచటికెట్లురాగలిగితిని?

జయపా—ఆసంగతులన్నియు మనము సావకాశముగా జెప్పుకొంద ము. ప్రస్తుతము మనకు మహోపకార మాచరించిన యీ మెకు ధన్యవాదము లర్పింపవలయును.

రు—నాథా! తమరు నన్నుగ్గించుట లగ్గుగాదు.

జయ—ప్రియా! ఈ యానందమున కంతటికిని నీపతిభక్తియేగదా మూలకారణము. మిత్రమా! జయంతా?

గీ. వేశ్యనాటిన కలహంపు । బీజమిట్టి
దినదినాభివృద్ధియయి తు।దిన్ ఫలించి
అఖిలలోకైకమాతయౌ । యంబవలన
పూర్ణముగ నశించె సుఖమిం।పొందునింక.

జయంతా! మనచరిత్రాప్రబంధము ముగియవచ్చెను.

గీ. గణికతలపులతో నుప।క్రమణమొంది
నేడు పరమేశ్వరీకృపా । నీతవరము
చేత మనచరిత్రంబిట్లు । చెప్పరాని
ముదము చేకూర్చి పూర్ణత । బొందెగాదె.

జయం—సర్వసౌఖ్యము లొనగూడినవిగదా! ఇంక మనకేమిగావ లయును.

జయ—పరమేశ్వరివలన మనకు సర్వసౌఖ్యములును లభించిన నిం
కేమిగావలయును అయినను,

గీ. పతియెదైవంబుగాదను । భావమందు
నెంచి పూజించుసతులెల్ల । నెన్నరాని
సౌఖ్యములబొందుదురుగాక । జగతియందు
యీతిబాధలు కలుగక । నెగడుగాక.

జయ—తథాస్తు.

(తెరవాలును.)

మంగళము.

ఇతి శ్రీరమారమణ చరణసేవాతత్పర హారితసగోత్ర పవిత్ర మద్దూరి
వంశలతాంకూర నరసమాంబా సోమనార్య పుత్ర శ్రీరామ
మూర్తి నామధేయ ప్రణీతంబైన సంగీత జయంత
జయపాలము సర్వంబును సంపూర్ణము.

కృష్ణార్పణమస్తు.



అనుబంధములు.



7వ పేజీ 24 పంక్తి తరువాత జయపాలుఁడు.

వలదు వలదు హితము గనుము మిత్రమా !

జననిందకు లోనగుదుము మనమున నూహింపుమా। వ।

చ॥ గణికను పిలిపింపగ । నిందకుదలవంపగ

వలయు గాన । హితముఁబూని

మేలుఁగొనుము । మేలుకనుమ॥ వ॥

16వ పేజీ 14 పంక్తి తరువాత జయపాలుఁడు.

ప॥ కనికరింపవలయునో । యువరాజచంద్ర

యెడబాసిన యెడ । నిలువజాలనిక॥

చ॥ 1. చిరమైతిని నిటుల । జెండనాడదగదు

మనవిని గొనుమా । కోపమువీడినన్॥ కని॥

(జయంతుని వచనమైన తరువాత.)

2. నీపాదములాన । నిక్కమాడుచుంటి

కరుణజూడకున్న । గతియెలేదునాకు॥ క॥

16వ పేజీ 23 పంక్తి తరువాత జయపాలుఁడు.

హాతవిధీ ! హాతవిధీ !! హాతవిధీ !!!

కారణంబులేక మాకు । వైరముగల్గించితే॥ హాత॥

చ॥ ఏపాపంబెరుగనట్టి । హితుల నిటులగాసిపెట్ట

పాడియౌనటంచు । భావమునన్ దలచితే॥ హాత॥

20వ పేజీ 18 పంక్తి జయంతుఁడు.

ప॥ చెలియేలా । యీలీలా । జాలముసేయఁగనేలా

ఘోరునియానన్ । బాయనునిన్నిక

కోకిలవలన మనకు సూరిమిజాడుము
అధరమొసంగి నన్నాదరింపుమిక
అంచయాననే । పెరవాడనటే॥

26వ పేజీ 14 పంక్తి తరువాత జయపాలుఁడు.

హాతవిధీ నామది నేడది యేమో కలతజెందెను ।
కారణమింతైన లేక కనులకేలా నిదురరాదు
యేమికీడుగలుగునో । యెఱుగరాదు సుంతైన॥ హాత॥

29వ పేజీ 20 పంక్తి తరువాత వెంకడు.

ఎందుకీయొవ్వారం । యెల్లిపోయె బేగిపిల్లా
కూంతైనచుకంనేక । కూకుండలేనింక॥ ఎం॥

1. చుక్కోడిచినదాకాను । సూసిసూసియిసుగెత్తి
   కన్నోడుసుకుకూకున । కాపడవు కాపడవు॥ ఎ॥
2. బేగిబేగొత్తానని । పెద్దపెద్దమూటలాడి;
   అద్దరేతిరైనకాని । అగుపించకపోతావు॥ ఎం॥

34వ పేజీ 23 పంక్తి తరువాత జయపాలుఁడు.

౫॥ ఎట్టిచెఱుగు చేసినావె । కులటా॥
పూజసేయదగిన నాథు । బాలియింపగదగునా॥
పాలవంటి కులమునెల్ల । పాడుచేసి విటునిగూడ
నిట్టులనాథునిచేజేతుల । నిందకోర్చి జంపితివె॥

క్ష ము లు.

39వ పేజీ 2 ... పాలు.

ప॥ ఓమహేశా! స్వప్రకాశా

అ॥ సుజనపోషణా! భక్తపాలనా॥ ఓ॥

1. హితులనిటుల వేరుపరచి । నలయించుట భావ్యమా
   ననుగూడను గొనిపొమ్మిక । నిలువజాల నీభూమిన్॥ ఓ॥
2. అఘరహితుని నాదుసఖుని । చెంతజేర్చి బ్రోవుమయ్య
   శరణుగోరు వాడనైననన్ । పరమకృపను గనుగొను॥ మో॥

42వ పేజీ 18 పంక్తి తరువాత జయపాలుడు.

ప॥ దేవాదిదేవా । దివ్యప్రభావా
సురాసురులక । గోచరుండవై
చరాచరంబుల । బరిపాలించెడి॥

(సాకి) సృష్టిస్థితిలయకారణ కారణా
నిర్వికారప్రభూ, నిత్యసంకల్పహృదయా॥

62వ పేజీ 12వ పంక్తి తరువాత చారుమతి.

ఈ......వియోగమోర్వజాలనే.......నేనీ॥ వి॥
ఓర్వజాలనే.........ఈవియోగభరమిక॥
ప్రాణనాథా- దర్శనంబు
కూరిమితో- గాంచనైతి
యేమిసేతు- నెటులసైతు
మూరుబాలికోర్వజాల॥
సాటివారి- తోడసుఖము
గాంచనైతి- కుందుచుంటి